# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 3, ఫిబ్రవరి, 2023 | 16 పేజీలు


## 147 మంది బాలకార్మికులకు విముక్తి



వరంగల్ క్రైం, ప్రభాతవార్త, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 147 మంది బాల కార్మికులకు విముక్తి కలిగించినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ తెలియజేశారు. దేశంలో బాలకార్మికుల వ్యవస్థను నిర్మూలనలో భాగంగా జనవరి మొదటి తారీఖు నుండి 31వ తేదీ వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్ 9వ విడత నిర్వహించబడింది.

2లో..

- గుడి నుంచి డోలు వాయిద్యాలో గద్దెలకు చేరిన సమ్మక్క
- బుధవారం గద్దెలకు చేరనున్న సారలమ్మ, గోవింద, పగిడిద్దరాజు
- గురువారం 7:30 గంటలకు గుడి నుంచి గద్దెలకు సమ్మక్క
- తల్లుల రాక కోసం లక్షలాది మంది భక్తుల ఎదురుచూపులు



## సమ్మక్క రాకతో
# పులకరించిన మేడారం

తాడ్వాయి, ప్రభాతవార్త : కోట్లాది మంది భక్తులు కోరికలు తీర్చె సమ్మక్క సారలమ్మ పండుగ బుధవారం ప్రారంభమైనది. గురువారం రోజు మండమెలిగే పండుగతో ఘట్టం పూర్తయ్యింది. సాయంత్రం కన్నెపెల్లి నుంచి సారలమ్మ, కొండయి నుంచి గోవిందరాజు, కోనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు పూజర్లు తరలించి మేడారంలోని గద్దెలపై ప్రతిష్టించారు. గురువారం రోజు సాయంత్రం సమ్మక్క దేవతాను పూజర్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజార్లు మునిందర్ ఇంటినుంచి సమ్మక్క దేవతను గుడికి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



2 లో..

# గంటకో కోత

- ఎడాపెడా విద్యుత్ కోతలు
- బావుల వద్దే రైతుల పడిగాపులు



ప్రభాతవార్తప్రతినిధి,మహబూబాబాద్

రైతులకు 24గంటలు విద్యుత్ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా అది అమలు కావడంలేదు. 15రోజులుగా రైతులు కరెంట్ కోసం ఎదురు చూడటమే తప్ప సక్రమంగా వచ్చింది లేదు.. తమ భూమి తడిసిందిలేదు. రైతులు మిరప తోటలు, మినుము, పెసర , మొక్కజొన్నలకు నీటి అవసరం ఎక్కువ. బావుల్లో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ కరెంట్ లేక పోవడంతో తోటలకు నీరు అందించలేక పోతున్నారు. గతంలో రైతులు తమ వ్యవసాయ పంపుసెట్లకు ఆటోమేటిక్ స్టార్టర్లు అమర్చి ఉండటంతో కరెంట్ పోతే ఆగిపోయి కరెంట్ వస్తే రైతు అవసరం లేకుండానే మోటర్ నడిచేది.

## శీతల పానీయమనుకొని
# పురుగుల మందు త్రాగిన విద్యార్థులు




16లో..

వెంకటాపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : శీతల పానీయమనుకొని పురుగుల మందు త్రాగి విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెరగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్నం జరిగింది.

## బీఆర్ఎస్ గుండాలే
# పాదయాత్రను అడ్డుకున్నారు

ప్రభాతవార్త- వరంగల్/చెన్నారావుపేట: అధికార బిఆర్ఎస్ పార్టీ గుండాలే తన పాదయాత్రను అడ్డుకోగా శాంతి భద్రతల పేరుతో పోలీసులు బలగాలు తనను అన్యాయంగా అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించారని తెలంగాణ వైఎస్సార్ టిపి అధ్యక్షురాలు షర్మిల ఘాటుగా విమర్శించారు. షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర గత నవంబర్ 28న మండలంలో ప్రారంభమైన విషయం తెలిసిందే.



2లో..

- బంగారు తెలంగాణ కుటుంబానికే అంకితం
- ఉద్యోగాలు లేక పెరుగుతున్న నిరుద్యోగం
- నాటి వైఎస్ పథకాలే ప్రజలకు అండగా నిలిచాయి
- ధరణి పేరుతో ప్రజాదోపిడి
- ముఖ్యమంత్రి పాలనకు చరమ గీతం పాడాలి
- నాడు ముగిసిన చోటు నుండే ప్రారంభమైన పాదయాత్ర
- ప్రజాప్రస్థాన యాత్రలో షర్మిల ఘాటు విమర్శలు
- భారీ మోహరించిన పోలీసుల బలగాలు

# గంటకో కోత

(మొదటి పేజీ తరువాయి..)

కాని ఆటో స్టార్టర్లను తీసివెయ్యాలని విద్యుత్ శాఖ సిబ్బంది చెప్పడంతో రైతులు స్టార్టర్లు తీసివెయ్యడంతో రైతు ఇప్పుడు 24గంటలు తమ పంటచేల వద్దనే ఉండాల్సి వస్తుంది. కరెంట్ వచ్చినా పావుగంటకు ఒకసారి 5నుండి ఆరుసార్లు కరెంట్ పోతుందని బయ్యారానికి చెందిన బండారు మల్లయ్య అనే రైతు తెలిపాడు. పావుఎకరం తడిసేలోపే కరెంట్ పోవడం మరల వచ్చిన తర్వాత వేస్తే మరల దీన్నేతడపడం జరుతుందని దీంతో ముందుకు పోవడం కుదరడం లేదని తాను వేసిన మొక్కజొన్న తెల్లపీచులు పోస్తున్నాయని ఇప్పుడే నీటి అవసరం ఎక్కువ ఈ సమయంలోనే కరెంట్ కోత అని ఆరైతు అన్నాడు. రోజువారి టీవీ చర్చావేదికల్లో అదికార పార్టీనేతలు 24గంటల కరెంట్ ఇస్తున్న ఏకైకరాష్ట్రం తెలంగాణయేనని ఇంకా అట్లనే వాదిస్తున్నారు.. రైతుల వ్యవసాయబావుల వద్దకు వచ్చి స్విచ్‌వేస్తే కరెంట్ ఉందోలేదో అనేది తెలుస్తుంది. కాని ఇదే సమయంలో ప్రతిపక్షాలు కరెంట్ కోతను సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకుని అధికారపార్టీని ఇరుకున పెట్టలేకపోతున్నాయి. వెనకబడే ఉండగా గొంతు ఎత్తి ఉద్యమించాల్సిన ఎర్రజెండాలు తాముచెయ్యాల్సినంత చెయ్యడంలేదు నక్సల్స్ గ్రూపులు కొన్నిచోట్ల ఆందోళనలు చేశాయి. కరెంట్ వచ్చిపోవడంవల్ల అనేకమంది రైతులు మోటర్లు కాలిపోతున్నాయి. ప్రభుత్వం ఉదయం 6గంటల నుండి సాయంత్రం 5గంటలవరకు రైతులకు ఇవ్వాలి. ఇప్పుడు విద్యుత్ శాఖ అదికారులకు కూడా ఎప్పుడు వస్తదో ఎప్పుడు పోతదో తెలియదు. దీంతో రైతులు విద్యుత్ సిబ్బందిని అడిగితే మాకే తెలియదు మీకు ఏమని చెప్పలి అంటున్నరని బయ్యారం మండలం కొత్తపేటకు చెందిన యువరైతు చల్లా సురేష్ చెప్పాడు. ఈ రైతు 3ఎకరాలలో మిర్చితోట వేశాడు. తోటకు నీళ్లు పెట్టడం కోసం తనతోపాటు ఒక కూలీని కూడా పెట్టుకోవాల్సిఉంటుందని కాని ఈ కరెంట్ కోత వల్ల కూలీకి రోజుకు 500రూపాయలు ఇవ్వాల్సి వస్తుందని ఎందుకంటే కరెంట్ లేకుంటే ఒక్కడికి నీళ్లుపెట్టడం సాధ్యంకాదు. వచ్చె కరెంట్ కూడా గంటరెండుగంటలే కాబట్టి రెండు మూడు కాలువలే తడవడం మరల కరెంట్ పోయి వస్తే, తిరిగి అదేకాలువలకు మళ్లించడం ఇదే జరుతుందని సురేష్ అనేరైతు ఆవేదనతో చెప్పాడు. ప్రభుత్వం 24గంటల కరెంట్ ఇస్తున్నామని చెప్పె మాటల్లో నిజం లేదని కావాంటే తమ గందంపెల్లి వస్తే తన మిరపతోటవద్దకు తీసుకుని పోయి వాళ్లముందే మోటర్ ఆన్‌చేస్తానని యువరైతు మాచర్ల వెంకన్న అన్నాడు. మిరపతోటలకు నల్లిపురుగు లేకుండా పోయ్యిందని ఇకదిగుబడి ఎక్కువగా వస్తుందని సంబరపడిన మాకు కరెంట్ కోతతో మాఆశలు అడియాసలు అయ్యాయని రైతుతెలిపాడు. ప్రభుత్వం అసలు కరెంట్ రోజుకు ఎన్నిగంటలు ఇస్తుందో అనేవిషయం చెబితే రైతులం ఆ సమయంలో తోటలవద్దఉండి నీళ్లుపెట్టుకుంటామని, కాని అలాంటిది ఏమి చెయ్యకుండా తన ఇష్టం వచ్చినప్పుడు ఇవ్వడం ఇష్టవచ్చినప్పుడు తీసివెయ్యడం చెయ్యడం వల్ల రైతులుగా తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని తమ కరెంట్ కష్టాలను ప్రభుత్వం అలోచించి కనీసం రోజుకు ఎన్నిగంటలు ఏఏసమయంలో ఇస్తారో చెప్పాలని రైతులుకోరుతున్నారు.

## పంటచేతికి వస్తుందో రాదో అని బయపడుతున్న : రైతు బండారిమల్లయ్య



తాను 2ఎకరాలు మొక్కజొన్న 2ఎకరాలు మినుముపెసర ఎకరం వరి వేశాను రెండు బావులకు రెండు మోటర్లు ఉన్నవి కాని కరెంట్ కోత వల్లపంట చేతికివస్తుందో రాదోఅనే భయం ఏర్పడుందని ప్రభుత్వం కనీసం 9గంటల కరెంట్ ఇచ్చినా ఇబ్బంది ఉండదని బయ్యారంకు చెందిన బండారుమల్లయ్యఅనే తెలిపాడు,ఇప్పుడు కరెంట్ ఎప్పుడు వస్తదో వచ్చినా ఎంతసేపు ఉంటదో కూడా గ్యారంటిలేదని ప్రభుత్వం రైతులపంటలకు సరిపోయేంత కరెంట్‌ను అందించాలని రైతు కోరాడు.

## కరెంటోళ్ల కూడా తెలియదు అంటున్నారు : రైతు చల్లా సురేష్



కరెంట్ కోతకు సంబందించి కరెంటోళ్లను అడిగితే మాకే తెలియదు ఎప్పుడు వస్తదో ఎప్పుడు పోతదోనని చెబుతున్నారని 24గంటల కరెంట్ ఇవ్వకపోతేమానే కనీసం ఇచ్చెసమయంనైనా చెప్పాలని కోరాడు.

## నల్లిరోగం పోయ్యిదనుకుంటే కరెంట్ రోగం వచ్చింది : రైతు మాచర్ల వెంకన్న

మిరపతోటలకుఈసారి నల్లిసోకి మెదటి కాపు పూర్తిగా పోగా రెండవ కాపునాటికి నల్లిపురుగు లేకుండా పోయ్యిదని దీంతో ఇక మిరప దిగుబడి బాగానే ఉంటుందని అనుకుంటే కరెంట్ కోత రూపంలో కరెంట్ రోగం వచ్చిందని గందంపల్లికి చెందిన మాచర్లవెంకన్నఅనే రైతు అన్నాడు.ఈ కరెంట్ కోతవల్ల మూడు రోజులు కలిపి 5గుంటలమేరకే తోటనుతడిపానని చెప్పాడు.బావుల్లో నీరు ఉన్నా కరెంట్ కోతవల్ల సాద్యం కావడంలేదని ప్రభుత్వం మా రైతులపట్ల సానుకూలంగా స్పందించి వ్యవసాయబావులకు కరెంట్ సరఫరా ఇవ్వాలని కోరాడు.



## లోవోల్టేజివల్ల రెండు మోటర్లు కాలిపోయినవి : రైతు బీమా

కరెంట్ కోతతో లోవోల్టేజివల్ల ఒక బోరుమోటరు ఒకటి బావిమోటరు కాలిపోయినవి దీంతో 15రోజులు తన పంటపొలానికి నీరుపెట్టుకోలేక పోయ్యానని కరెంట్ కోతలు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని రెడ్యాతండాకు చెందిన బీమా అనే రైతు కోరాడు.



# బీఆర్ఎస్ గుండాలే పాదయాత్రను అడ్డుకున్నారు

(మొదటి పేజీ తరువాయి..)

అట్టియాత్రను అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని శంకరంతండా, లింగగిరి గ్రామాల్లో అడ్డుకోగా పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి హైదరాబాద్‌కు తరలించారు. యాత్ర అర్ధాంతరంగా ఆగిపోయింది. అనంతరం షర్మిల న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు అనుమతి, కొన్ని శరతులతో ప్రభుత్వం పాదయాత్రకు అనుమతించింది. దీంతో వైఎస్ షర్మిల తిరిగి పాదయాత్ర మండలంలోని శంకరంతండా సమీపం నుండే గురువారం సాయంత్రం తిరిగి ప్రారంభించింది.

### ఉత్సాహంగా సాగిన పాదయాత్ర...

కాగా ఈ పాదయాత్ర మండలంలో ఎంతో ఉత్సాహంగా కొనసాగింది. ఆగిన చోట పూలవానతో స్వాగతించగా షర్మిల పాదయాత్ర లింగగిరి,లింగగిరి క్రాస్‌రోడ్డు, తోపనగడ్డతండా మీదుగా నెక్కొండ మండల కేంద్రానికి చేరుకుంది. ముందుగా క్రాస్‌రోడ్డులోని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాల్లర్పించారు. అలాగే నెక్కొండలో వైఎస్ఆర్ జంక్షన్‌లో విగ్రహానికి నివాళ్లర్పించారు. ఈ కూడళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో షర్మిల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

### బంగారు తెలంగాణతో అప్పుల రాష్ట్రం...

తెలంగాణ ఉద్యమంలో బంగారు తెలంగాణ తెస్తానని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుల తెలంగాణ చేశాడన్నారు. కేవలం రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందన్నారు. ఇలాంటి మోసపూరిత ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరిగిపోయిందన్నారు. కేవలం ఇంటికే ఉద్యోగాలు లభించాయన్నారు.

### దరణి పేరుతో దగా దోపిడి...

ప్రభుత్వం దరణి పోర్టల్ ఏర్పాటుతో ప్రజలను దగా చేస్తుందని షర్మిల పేర్కొన్నారు. ప్రజల భూములను కాపాడాల్సిన ప్రభుత్వం దరణితో దోచుకుంటుందన్నారు. విచ్చలవిడిగా రేట్లు పెంచి ప్రజల రక్తాన్ని తాగుతున్నారన్నారు. దరణిలో జరుగుతున్న మోసాలను ప్రజలు ఎండగట్టాలన్నారు. అంతేగాక రెవిన్యూ వ్యవస్థనే నాషనం చేశాడన్నారు.

### నాటి వైఎస్ పథకాలే అండగా నిలిచాయి....

కాగా ఐదేండ్లు పాలన కొనసాగించిన నాటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే ప్రజలకు అండగా నిలిచాయన్నారు. ఆపదలో ఉన్నవారి కోసం 108, 104 ఉచిత వైద్య సేవలు ఆరోగ్యశ్రీ, విద్యార్థుల కోసం ఫీజు రియంబర్స్‌మెంట్ పెద్ద మొత్తంలో వ్యవసాయ పంట రుణాల మాఫీ చేసిన ఘతన వైఎస్‌దే అన్నారు. అంతేగాక పెన్షన్లు అందించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి భూములను కాపాడారన్నారు. నాటి పథకాలకు విరుద్ధంగా రాష్ట్రంలో పాలన సాగుతుందన్నారు.

### మహిళ గొడ్డలితో దాడులను అడ్డుకుంది....

నాడు లింగగిరి క్రాస్‌రోడ్డు వద్ద టీఆర్ఎస్ గుండాలు దాడులు చేస్తుండగా వైఎస్ అభిమాన మహిళా గొడ్డలితో ఒంటిచేతితో అడ్డుకుందన్నారు. అలాంటి అభిమానం ఎంతో మంది ప్రజల్లో ఉందన్నారు. ఇందుకోసం తాను లింగగిరి గ్రామ ప్రజలకు, కార్యకర్తలకు అభిమానుల రునం తీర్చుకోలేనిదన్నారు. ప్రజల అభిమానం అండదండలతోనే తాను యాత్ర కొనసాగిస్తున్నారన్నారు.

### అవినీతి కేసీఆర్ పాలనకు అంతం పాడాలి...

కాగా రాష్ట్రంలో కొనసాగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ పాలనకు చరమ గీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున మరోసారి ముఖ్యమంత్రి ప్రజల వద్దకు వస్తారన్నారు. ముఖ్యమంత్రి చెప్పే మాటలు విని వారు ఇచ్చే డబ్బులు తీసుకొని ఓటు వేయక గుణపాఠం చెప్పాలన్నారు. వైఎస్ఆర్ పార్టీ ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి ప్రజలను చైతన్యవంతం చేస్తామన్నారు.

### పోలీసుల భారీ బందోబస్తు.....

కాగా పాదయాత్ర మండలంలో జరుగుతున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం మరోసారి అప్రమత్తమైంది. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, కమీషనరేట్ ఆదేశాల మేరకు పాదయాత్రకు పటిష్ట బందోబస్తు చేపట్టారు. శంకరంతండాను మొదలుకొని నెక్కొండ వరకు అడుగడుగున పోలీసుల బలగాలో మొహరించాయి. డీసీపీతో పాటు ఏసిపిలు సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, పహారా కొనసాగించాయి. వీరితో పాటే షర్మిల తమ యొక్క వ్యక్తిగత భద్రత సిబ్బంది, కార్యకర్తలు నాయకులు తరళిరావడంతో పాదయాత్ర పాత్రం జనంతో నిండిపోయింది. ఏదేమైనా పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా కొనసాగడంతో పోలీసు యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న, పిట్ట రాంరెడ్డి, స్వప్నారెడ్డి, మహిళా అధ్యక్షురాలు గడిపల్లి కవిత, ప్రోగ్రాం కోఆర్డినేటర్ చైతన్యరెడ్డి, ప్రచార కమిటి అధ్యక్షుడు నీలం రమేష్, హన్మకొండ, వరంగల్ జిల్లా అధ్యక్షులు నాడెం శాంతికుమార్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జక్క వెంకటేశ్వర్లు, మధుకర్‌రెడ్డి, ప్రశాంత్, రఘునాథరెడ్డి, యాకుబ్‌నాయక్, లాలునాయక్, అశోక్, సాయికుమార్, దినేష్, చంద్రకాంత్, సతీష్, ప్రవీణ్, రమాకాంత్‌రెడ్డి, గౌరబోయిన సమ్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క రాకతో పులకరించిన మేడారం

(మొదటి పేజీ తరువాయి..)

రాత్రికి డోలు వాయిదాలతో సమ్మక్కను గద్దపైకి తీసుకువచ్చి ప్రతిష్టించారు. జాతర పరిసరాలలో విడిది చేసిన భక్తులంతా సమ్మక్క రాకతో పులకరించిపోయి, దేవతకు మొక్కులు సమర్పించుకున్నారు. మరుసాటి రోజైన శుక్రవారం భక్తులు దర్శించుకుని మొక్కులు సమర్పిస్తారు. పూజర్లంతా పవిత్ర స్నానాలు చేసి ఉపవాసం ఉంటారు. లక్షలాది మంది భక్తులు తల్లులకు మొక్కులు సమర్పించగా భక్తులకు దీవెనలు అందిస్తారు.

# 147 మంది బాలకార్మికులకు విముక్తి

(మొదటి పేజీ తరువాయి..)

ఇందులో భాగంగా కమిషనరేట్ పరిధిలో పోలీసు, ఏహెచ్టియా (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్), చైల్డ్‌లైన్, లేబర్ విభాగాలు సంయుక్తంగా కల్పి తొమ్మిది బృందాలుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పరిశ్రమలు, ఇటుక తయారీ పరిశ్రమ, కంకర క్రషర్స్, షాపింగ్ మాల్స్, వ్యాపార సముదాయాలు, హోటళ్ళలో ఆకస్మిక తనిఖీలు నిర్వ వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో 18 సంవత్సరాల లోపు ఉన్న మొత్తం 147 మంది బాల కార్మికులకు పనుల నుండి విముక్తి కలిగించడం జరిగింది. ఇందులో 117 మంది బాలురు, 30 మంది బాలికలు ఉన్నారు. విముక్తి కలిగించిన మొత్తం బాల కార్మికుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు మంది కాగా, మిగతా 91 మంది దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన చిన్నారులుగా పోలీసుల విచారణలో గుర్తించడం జరిగింది. తనిఖీల్లో గుర్తించబడిన చిన్నారులను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపర్చి చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. అలాగే చిన్నారులతో పనులు చేయించుకుంటున్న వ్యాపారస్థులపై మొత్తం 12 కేసులను నమోదు చేయడం జరిగిందని, ఈ తనిఖీల్లో రెండు సంవత్సరాల క్రితం పర్కాల పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన బాలుడిని ఈ ఆపరేషన్ స్మైల్ ద్వారా గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చిన్నారుల బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, వారి ప్రాథమిక హక్కులను భంగం కలిగించవద్దని, 18 సంవత్సరాల లోపు చిన్నారులతో పనులు చేయించుకోవడం చట్టరీత్యా నేరమని, ఎవరైనా చిన్నారులతో పనులు చేయించుకున్నట్లుగా సమాచారం అందితే డయల్ 100గాని, చైల్డ్ లైన్ నంబర్ 1098 నంబర్‌కు సమాచారం అందించాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు.

# మేడారంలో నిరంతర వైద్య సేవలు..!

**-కళ్యాణ మండపంలో తాత్కాలిక ఆసుపత్రి ఏర్పాటు-వైద్యులు, సిబ్బంది అందుబాటులోనే ఉంటారు-జాతర పరిసరాలలో విడిది చేసే భక్తులకు సైతం వైద్య సేవలు-అత్యవసర వైద్యానికి ములుగు, వరంగల్ తరలింపు-ఆసుపత్రిని ప్రారంభించిన పూజారి జాగ్గారావు-మెరుగైన వైద్యం అందించడానికి విస్తృత సేవలు-జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య వెల్లడి**

**తాడ్వాయి, ప్రభాతవార్త :** మినీ జాతరను పురస్కరించుకుని వచ్చే లక్షలాది మంది భక్తులకు మేడారంలో నిరంతర వైద్య సేవలను అందించుటకు గాను తాత్కాలికంగా ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య అన్నారు. మేడారంలోని కళ్యాణ మండపంలో తాత్కాలిక ఆసుపత్రిని ఏర్పాటు చేయగా పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జగ్గారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ.. జాతర ముగిసే వరకు నిరంతర వైద్య సేవలు అందుయన్నారు. ఇందుకోసం వైద్యాధికారుల బృందం మలేరియా అధికారుల బృందం, మహిళా సిబ్బంది, ఆశా వర్కర్లు, అందుబాటులో ఉంటారని తెలిపారు. భక్తులకు సరిపడే వైద్యం చేసేందుకు కావలసిన మందులను తెప్పించమన్నారు. మేడారం జాతర పరిసరాలలో కూడా అవసరమైన చోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తాం అన్నారు. అంతేకాకుండా జాతర ప్రారంభం అయ్యినందున ములుగు నుంచి మంగపేట వరకు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనారోగ్యానికి గురైన భక్తులకు ప్రమాదలు జరిగిన భక్తులకు అత్యవసర వైద్యానికి ములుగు, వరంగల్ తరలిస్తాం అన్నారు. వైద్య సేవలను భక్తులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ క్రాంతికుమార్, తాడ్వాయి, కాటాపురం, కొడిశాల వైద్యాధికారులు డిఎంఓ సంజీవయ్య, మలేరియా సూపర్వైజర్ కలీల్, హెల్త్ అసిస్టెంట్లు చెల తిరుపతి, నాయక్, మొగిలిపెల్లి ముత్తయ్య మేడా అనిల్, పిహెచ్ఎస్ఎన్ సమ్మయ్య స్టాఫ్ నర్స్ గుజ్జు లక్ష్మీ, ఏఎన్ఎంలు రాజేశ్వరి, సునీత, చంద్రకళ, శ్రీవాణి, సిద్దబోయిన అనిత, పూజార్లు సిద్దబోయిన స్వామి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఎస్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**పరకాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన అన్ని హామీలను ప్రభుత్వం నెరవేర్చేలా చూడాలని పరకాల నియోజకవర్గ వీఆర్ఏలు కోరారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వీఆర్ఏలు దాదాపుగా 80 రోజులకు పైగా సమ్మె చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో అప్పట్లో వీఆర్ఏల సమస్యలు పరిష్కారం కాలేదని వాటిని పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీని ఇచ్చిందన్నారు. దాదాపు వంద రోజులు కావస్తున్న వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని దీంతో వీఆర్ఏలు ఆందోళనలో ఉన్నారని వాపోయారు. వీఆర్ఏ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేస్కేల్‌తో పాటు అన్ని హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర రాజు, రాకేష్, రవీందర్, కళాధర్, వేణు, రమేష్, సతీష్, సైలాన్, స్వామి, అల్లె చిన్న రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసిన ఆరోగ్య కార్యకర్తలు



**పరకాల ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య కార్యకర్తల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పరకాల నియోజకవర్గంలోని ఆరోగ్య కార్యకర్తలు(ఆశ) పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హన్మకొండలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనాన్ని అధికారికంగా ఇవ్వాలని, వైద్య ఆరోగ్య శాఖలో అర్హత ఉన్న ఆరోగ్య కార్యకర్తలను భారీ చేయాలని వివరించారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఏనాడు ఆరోగ్య కార్యకర్తలను పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆరోగ్య కార్యకర్తలకు గుర్తింపు వచ్చిందన్నారు. ప్రజలకు, వైద్య ఆరోగ్య శాఖల మధ్య వారధిలా నిలిచారని కొనియాడారు. కరోనా సమయంలో, ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆశల సేవలు మరువలేనివన్నారు. తప్పకుండా ప్రభుత్వం దృష్టికి ఆశాల సమస్యలు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొసైటి మాజీ చైర్మన్‌కు నివాళ్లు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ ఆర్.సాంబరెడ్డి(72) ప్రాణవదేశానికి ఘన నివాళ్లర్పించారు. బుధవారం రాత్రి సాంబరెడ్డికి ఛాతిలో నొప్పి రాగా వెంటనే అంబులెన్స్‌లో వరంగల్‌లోని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గ మధ్యలో ఆరోగ్యం విషమించి మృతిచెందారు. ప్రస్తుతం సాంబరెడ్డి సొసైటి డైరెక్టర్‌గా కొనసాగుతుండగా గతంలో చైర్మన్‌గా ఎన్నికయ్యారు. అంతేగాక సాంబరెడ్డి తన జీవితంలో ఎక్కువ కాలం సొసైటిలోనే కొనసాగారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన సాంబరెడ్డి సుమారు 35 సంవత్సరాల పాటు సొసైటిలో ఉద్యోగిగా కొనసాగి కార్యదర్శి పదివి అనంతరం ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో గెలుపొంది చైర్మన్‌గా ఎన్నికయ్యారు. సొసైటినే తన ఆస్తిలాగా సర్వస్వంగా భావించిన సాంబరెడ్డి అహర్నిశలు సొసైటి అభివృద్ధికి సేవలు అందించారు. పదహారు గ్రామాల్లో విస్తరించిన సొసైటి ఎల్లప్పుడు రైతులకు సేవలందించు కృషి చేశారు. చైర్మన్‌గా ఉన్న హయంలోనే సొసైటికి నూతన భవనంతో పాటు, చెన్నారావుపేటలో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయించారు. ఇదే కాకుండా ఆయా గ్రామాల్లో గోదాముల నిర్మాణం చేయించారు. ఎప్పుడు ఎరువులు విత్తనాలు రైతులు అందుబాటులో ఉంచుతూ సొసైటిపై తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆయన అకాల మృతి పట్ల మండల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

**నాయకుల పరామర్శ....**

కాగా మృతివిషయం తెలుసుకొని నర్సంపేటలోని ఆయన స్వగృహానికి తరలివెళ్లి సొసైటి చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ చింతకింది వంశీ, ఎంపిపి బాదావత్ విజేందర్, జడ్పికోఆప్షన్ ఎండి.రఫి, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, సొసైటి మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, సొసైటి సిఇవో రవితో పాటు సొసైటి డైరెక్టర్లు, సిబ్బంది, వివిధపార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సాంబరెడ్డి మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బీజేపీ మండలశక్తి కేంద్ర ఇన్‌చార్జిల సమావేశం

**దేవరుప్పుల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :** మండలంలోని నీర్మాల గ్రామంలో బీజేపీ దేవరుప్పుల మండల ఉపాధ్యక్షులు కారుపోతుల అశోక్ అధ్యక్షతన జరిగిన కేంద్ర ఇన్‌చార్జిల సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నుంచి పార్టీని పటిష్టం చేయడమే ప్రతీ కార్యకర్త కృషిచేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, పెద్దగోనీరాజు, తిరుపతినాయక్, ఉప్పల్‌రెడ్డి, సత్తిరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తీవ్రంగా గాయపడిన వ్యక్తి మృతి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :** టాటాఏస్ వాహనం బుధవారం రాత్రి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టగా యాపలగడ్డ గ్రామానికిచెందిన వాంకుడోతు శ్రీనివాస్(40) తలకు తీవ్రగాయాలపాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగారు. శ్రీనివాస్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. శ్రీనివాస్ మృతిపట్ల అతని బంధువులు, తండావాసులు గురువారం ఉదయం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని శ్రీనివాస్ కుటుంబానికి న్యాయంచేయాలని స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. పోలీసులు ఎంతనచ్చచెప్పినా వినకపోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. చివరకు పోలీసులు వారి కుటుంబానికి న్యాయంచేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు. అనంతరం శ్రీనివాస్ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం వారి కుటుంబసభ్యులకు అందచేశారు. కాగా, మృతుడు శ్రీనివాస్‌కు భార్య అనిత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రోడ్డుప్రమాదంలో శ్రీనివాస్ మృతిచెందడంతో అశ్వరావుపల్లి శివారు ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రైతులు, పేదలను దగా చేసిన బడ్జెట్



**భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త** రైతులు, పేదలను దగా చేసి అదాని, అంబానీ వంటి వారిని ఆదుకోవటం కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకంకు గత బడ్జెట్ కన్నా 30 వేల కోట్లను తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేసిందని, ఇతర ప్రాంతాలకు జాతీయ హోదా ఇచ్చిన కేంద్రం తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టులను ఎందుకు మరచారని ప్రశ్నించారు. ఇంత పెద్ద సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌లో కేటాయింపు చేయకుండా వివక్ష ప్రదర్శించటం పట్ల తీవ్రంగా ఖండించారు. బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేకుండా చేసిందని, మెడికల్ కాలేజీలు, నర్సింగ్, నవోదయ సంస్థలతో పాటు రైల్వే లైన్లకు కేటాయించక పోవటం వివక్షకు కారణమన్నారు. ఈ విషయంలో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని ఎంఎల్ఏ గండ్ర డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, పట్టణ అధ్యక్షుడు కటకంజనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి పనులను పరిశీలించిన డీఈవో



**రాయపర్తి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** రాయపర్తి మండలంలోని కొత్తూరు గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి పనులను గురువారం డీఈవో వాసంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఇంచార్జి నోముల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతపై అవగాహన సదస్సు

**బయ్యారం ఫిబ్రవరి ప్రభాతవార్త :** ప్రథమ ఎడ్యూకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని జడ్పి బాలికల పాఠశాలలోసృజనాత్మకతపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.దీనిలోభాగంగా విద్యార్థినిలకు కళలు,విజ్ఞానం,సంగీతం పై పలు యాక్టీవిటీని చేయించడం జరిగింది .ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**పరకాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం దామెర మండల కేంద్రంలో రూ.20లక్షలతో మహిళా భవనం రూ.20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి మహిళలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. గ్రామాలు సర్వతో ము:ఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. మిషన్‌భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి సురక్షితమైన త్రాగునీరు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే టిఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాలా తెలంగాణలో జరుగుతున్నాదని ఆయన పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతుబంధు, రైతుబీమా, 24గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందిస్తుంనది చైతన్య పరచాలని కోరారు. ప్రతి గ్రామంలో రైతులను విజ్ఞాన వంతులుగా చేసందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం అనేక ప్రోత్సహకాలు అందజేస్తున్నదని పేర్కొన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంత మహిళలకు ప్రభుత్వానికి వారధిగా గ్రామైఖ్య సంఘాలు పనిచేస్తున్నమని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఐకేపి ఉద్యోగులకు గౌరవ వేతనాన్ని పెంచిన ఘనత సీఎం కేసిఆర్‌కే దక్కుతుందని చెప్పారు. మహిళా సంఘాలు బ్యాంకింగ్ నెట్‌వర్క్‌గా ఎదగాలని ఇందుకోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. సీఎం కేసిఆర్ పాలనలో గ్రామాలు కూడా అభివృద్ధి పదంలో దూసుకెళ్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో గ్రామాల్లో తండాల్లో, మంచినీరు, విద్యుత్, రోడ్లు, తదితర సమస్యలు పరిష్కారం అయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వైస్‌ఎంపిపి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మార్కెట్ కమిటి, సొసైటి చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపిడివో, తహసీల్దార్, ఎంపివో, ఏపీఎం, పంచాయతీ రాజ్‌శాఖ డీఈ, ఎఇ, విద్యుత్ శాఖ ఎఇ, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అన్నదాతల శాపం తగులుద్దీ!

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్



**పరకాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

రైతు రుణాన్ని మాఫి చేయకుండా అన్నదాతలను అరిగోస పెడుతున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రైతాంగ శాపం తగులుతుందని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టిన మొదటి పర్యాయంలో రూ.25వేల రుణమాఫి చేసి రైతాంగాన్ని నిమ్మించాడని విమర్శించారు. రెండవ సారి అధికారం పీఠం దక్కగానే రైతులను పనిచేస్తున్నాడని దుయ్యబట్టారు. ప్రభుత్వం అందించే రైతుబంధు భూమి దున్నడానికి సరిపోవడం లేదన్నారు. అలాంటి రైతులు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోతున్నా అదుకునే చర్యలు లేవన్నారు. సన్న, చిన్న కారు రైతులు ఆత్మహత్యలు చేసుకునేలా ప్రోత్సహించేందుకేనా, రైతు రుణమాఫి లేకుండా చేశారని ఆగ్రహం వ్యకతనం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన రుణానికి ఆధార్ లింకు పెట్టడంతో బ్యాంకర్లు పాతబకాయి కింద జప్తు చేసుకొని విస్తరణలో తిండి పెట్టి తినకుండా చేస్తున్నారని విమర్శించారు. రైతు రుణాన్ని మాఫీ చేసి, కౌలు రైతులకు సైతం రుణసహాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ఆదుకోకపోతే రాభోయే ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాల్లో రైతు రుణమాఫి చేస్తూ ఎక్కువ మొత్తంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# మున్సిపాలిటీల్లో అవిశ్వాస గుబులు!

**పరకాలలోనూ దడ!**

**కౌన్సిలర్‌కు రూ.10లక్షల ఆఫర్?**

**ఒక ప్రధాన పార్టీ యత్నాలు**




**పరకాల- ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మాణం చేసే సమయం ఆసన్నమైందన్నట్లుగా గుబులు రాజుకుంటోంది. ఈ క్రమంలో పరకాల మున్సాపాలిటిలో కూడా ఆ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి కౌన్సిలర్లకు బంపర్ ఆఫర్ చేస్తున్నట్లు సమాచానం, తమ పార్టీలో చేరిన అభ్యర్థికి మద్దతిస్తే రూ.10లక్షలు ఆఫర్ చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటి నుంచి ఆ పార్టీ నేతలు మద్దతు కోసం తమ పార్టీలో చేరాలని ఆయా కౌన్సిలర్లను కోరుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రస్తుత అధికార పక్షంలో దడ మొదలైందని అంటున్నారు. పరకాల మున్సిపాలిటీ పదవిని దక్కించుకోవడానికి మొత్తంగా 1.50 కోట్ల ప్యాకేజీ తయారు చేసినట్లు వినికిడి. తమ పార్టీ వైపు కౌన్సిలర్లను చేర్పించే వారికి మరో రూ.10లక్షలు అదనంగా అందజేస్తామని అంటున్నట్లు సమాచారం. అందుకోసం ఒక ప్రజాప్రతినిధి, మరొకరు మాజీ ప్రజాప్రతినిధి ప్రణాళికలను రూపొందించి అమలుకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తున్నది. ఎలాగైనా రాభోయే ఎన్నికల్లో తమ పార్టీ జెండా ఎగరవేయాలని సంకల్పంతో ఆ పార్టీ నేతలు పావులు కదుపుతున్నారని ఆ పార్టీ వర్గీయుల ద్వారా తెలిసింది. ఈ క్రమంలో ఇప్పటి నుంచే మద్దతు కూడగట్టు కొనడానికి ఆ వర్గీయులు తమ అనూయాయుల ద్వారా కౌన్సిలర్లను ప్రసన్నం చేసుకోవడానికి చాప క్రింద నీరులా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని సమాచారం. ఇప్పటికే పార్టీలో తమకు తగిన గుర్తింపు లభించడం లేదనే వారిపై దృష్టి సారించి వారిని తమ వైపు మలుచుకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. టచ్‌లో ఉంటే చాలు అన్న తరహాలో వారిన ప్రసన్నం చేసుకునే యత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇన్ని ప్రయత్నాలు చేస్తున్న ఆ ప్రధా పార్టీలో ఎస్సీ మహిళా లేకపోవడం గమనార్హం.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించిన ఎంపిపి



**రాయపర్తి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం మండలంలోని కాట్రపల్లి, పెరికెడ్ గ్రామాలలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, స్త్రీ నిధి ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు సభ్యులకు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ కేంద్రాలను గురువారం ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎపిఎం, అశోక్‌గౌడ్, సర్పంచ్‌లు బోనగిరి ఎల్లయ్య, చిన్నాల తారశ్రీరాజబాబు, ఎంపిటిసి బిజ్జల సంధ్య, సోమన్న, బండి అనూషరాజబాబు, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, బొమ్మెర వీరస్వామి, సీసీలు యాదగిరి, ధర్మేంద్ర, ఎస్‌ఎంసి చైర్మన్ గుమ్మడి రాజు, శ్రీను, ట్రైనర్‌లు మహ్మద్, రమ, వార్డు నెంబర్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**పరకాల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

బడ్జెట్ కేటాయింపులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్ అన్నారు. గురువారం నడికూడ నూతన సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంద సంపత్ బాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తామని ఎన్నికల వాగ్ధానంగా ముందుకు వచ్చి సంక్షేమ పథకాల అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. కూడా గుడ్డ నీడ, నిధులు నియామకాలు చేస్తామని విద్య, వైద్య, ఆరోగ్య పరిస్థితి ఇప్పటికీ మధ్యతరగతి పేదలా అందరికీ అందడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. వృత్తిని నమ్ముకొని జీవుస్తున్న రజక వృత్తిదారుల 250 యూనిట్లు 342 జీవో ప్రకారం దళితులకు 100 యూనిట్ల లోపు కరెంటు వాడుకున్న వారికి ఉచిత కరెంటు ఇవ్వడం లేదన్నారు. కార్మికుల హక్కులని కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తూ కార్మికుల చట్టాల్ని తీసుకొస్తూ రైతు వ్యతిరేక చట్టాలను ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటీ కరణ చేస్తూ ప్రజల అభివృద్ధే లక్ష్యమని బడ్జెట్ కోత పెడుతూ వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తున్న ఈ ప్రభుత్వాలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి



పాల్గొన్నారు.

**ప్రజా సంఘాల నూతన సమన్వయ కమిటీ....**

ప్రజా సంఘాల కన్వీనర్‌గా గజ్జి కోటేశ్వర్, కో కన్వీనర్ జంగిలి రాద, మైనర్ బాబు, రజక సంఘం జిల్లా కమిటీ నాయకులు పొట్లపల్లి రాజు, దూరిశెట్టి రవి, జంగిలి రాథ, భాగ్య, స్వామి, వెంకటేష్, రంజిత్, అజయ్, బన్ని, శ్రావణ్‌కుమార్, గజ్జి మనిరాజు, అప్పం ప్రశాంత, 15మంది కమిటి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఒక వైపు పింఛన్... మరోవైపు గృహం

**పరకాల- ప్రభాతవార్త**

జాగ కలిగి ఉంటే ఇంటి నిర్మాణానికి రూ.మూడు లక్షలు ఇస్తామని ప్రభుత్వం ఆశలు రేకెత్తించింది. మరోవైపు 57 ఏళ్లు నిండిన వారికి ఆసరా పింఛన్ ప్రకటించింది. ఇప్పటికే 57 ఏళ్లు నిండిన నిరుద్యోగులు ఎందరో ఉన్నారు. వారి వయోపరిమితి దాటిని ఎన్నో ఏళ్ల తర్వాత ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్ల వర్షం కురిసింది. ఆయన వారందరూ మారిపోయారు. నిరుద్యోగ బృతి అనే హామీ కార్యరూపం దాల్చకపోవడం పట్ల అనర్హత రేపు పడిన వారు నిరాశ నిస్పృహాలో కొట్టుమిట్లాడుతున్నారు. కనీసం 57 ఏళ్లు పూర్తి చేసుకున్న వారు దరఖాస్తు చేసుకొని ఏడాది గడిచినా అతి గతి లేదు. ఆ ఫింఛన్ అయినా వస్తే కుటుంబ పోషనకు కాస్త ఆసరాగా ఉంటుందని వారు ఆశిస్తున్నారు. అలాగే ఉన్న కాస్త పాటి జాగలో నీడ కల్పించుకోవడానికి ప్రభుత్వం ప్రకటించి రూ. మూడు లక్షలు కూడా అందిస్తే కూడు- గూడు సమకూరుతాయని వారు ఆశిస్తున్నారు. 3లక్షలు కేటాయించి ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీతో ఎనిమిది సంవత్సరాలుగా నిరీక్షిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ హామీల కలలను సాకారం చేయాలని వారు కోరుతున్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**రాయపర్తి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన్ టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు పీరని వెంకన్న తల్లి పీరని రోషమ్మ, గౌరీ రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, ఐత సుధాకర్, ఐత యాకయ్య, ఐత సంపత్, ఐత మల్లేష్, ఐత



మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎకనామిక్స్ ఆఫ్ కోవిడ్-19పుస్తకావిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

కేయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్, అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య బి.సురేష్‌లాల్ రచించిన "ఎకనామిక్స్ ఆఫ్ కోవిడ్-19 డిజిటల్ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ సైకాలజీ" అనే పుస్తకాన్ని హైదరాబాద్‌లో భారత్ బయోటెక్ అధిపతి డాక్టర్ కృష్ణ ఎల్లా ఆవిష్కరించారు. ఈసందర్భంగా డాక్టర్ కృష్ణ ఎల్లా మాట్లాడుతూ ఇంత గొప్ప గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్నందుకు తనకు ఆనందంగా ఉందన్నారు. ప్రొఫెసర్ సురేష్‌లాల్ గతంలో 21పరిశోధన గ్రంథాలను వెలువరించినప్పటికీ ఈ పుస్తకానికి ప్రత్యేకత ఉందన్నారు. కోవిడ్ సమయంలో దేశంలో విద్య, వైద్యరంగాలతోపాటు ఇతర రంగాలలో వచ్చిన మార్పులపై సమగ్రంగా చర్చించారని అన్నారు.



డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఎ.రాంకిషన్ మాట్లాడుతూ ఎకనామిక్స్ ఆఫ్ కోవిడ్-19 డిజిటల్ హెల్త్ ఎడ్యుకేషన్, సైకాలజీ గ్రంథంలో కోవిడ్ సమయంలో భారతదేశంలో జరిగిన విద్య, వైద్యరంగాలతోపాటు ఇతర మార్పులపై సమగ్రంగా సమాచారాన్ని ఇచ్చారని కొనియాడారు. దేశంలో పాలసీ మెకర్స్‌కు ఈ పరిశోధన గ్రంథం కీలకంగా మారుతోందని, అలాగే ఎకనామిక్స్ మాడలింగ్ ఎకనామిక్స్ ఫుడ్ సెక్యూరిటీ ఫైనాన్స్, డిజిటల్ ఎడ్యుకేషన్ డిజిటల్ హెల్త్ టెలిమెడిసిన్, పబ్లిక్ సర్వీస్, సైకాలజికల్ డిస్టబెన్స్, సైకాలజీకల్ స్టేటస్, ల్యాబ్ రిసెర్చ్ అంశాలపై సమగ్రంగాచర్చించారు. పుస్తక రచయిత ఆచార్య సురేష్‌లాల్ మాట్లాడుతూ గతంలో 21గ్రంథాలను రచించినప్పటికీ ఈ గ్రంథం ప్రపంచవిపత్తుపై తన నుంచి వెలువడటం గొప్ప అనుభూతిని కలిగించిందన్నారు. ఈ గ్రంథంలో కోవిడ్ సమయంలో భారతదేశంలో జరిగిన విద్యావైద్యరంగాలతో పాటు ఇతర మార్పులపై సమగ్రంగా చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ అద్భుత ఆవిష్కరణకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు బాధ్యులైన ఎం.రాధాకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్ ప్రపంచ శాంతిపండుగ సొసైటీ వ్యవస్థాపకులు సిరాజుద్దీన్, టీచర్ ఎ.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని ఏకగ్రీవ తీర్మానం

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా టీచర్ ఎమ్మెల్సీ అయిన అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసును క్రమబద్ధీకరించాలని చెప్పి తెలుపడం జరిగిందని, అలాగే విద్యారంగానికి అధికశాతం నిధులు కేటాయించాలని, యూనివర్శిటీ పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు సమానపనికి సమాన వేతనంతోపాటు ఉద్యోగ భద్రతకల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అవుటా ఉపాధ్యక్షులు ప్రొ.మల్లేశ్ మాట్లాడుతూ యూనివర్శిటీలో కాంట్రాక్టు అధ్యాపకులు అన్ని రకాలుగా మాతోపాటు సమానంగా పని



చేస్తున్నారు కాబట్టి రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా అన్ని అర్హతలు ఉన్న కాంట్రాక్టు అధ్యాపకులకు అన్ని అవకాశాలు కల్పించాలన్నారు. డాక్టర్ రామేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కేయూ నుంచి కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ సోమేశ్‌కుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ చందులాల్, డాక్టర్ ఆర్‌డి ప్రసాద్‌తో పాటు ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపక సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## భాషా పండితుల సహాయనిరాకరణ ఉద్యమం కొనసాగిస్తాం

ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :



భాషా పండితుల సహాయ నిరాకరణ ఉద్యమం పండితులకు పదోన్నతులు ఇచ్చే వరకు సహాయనిరాకరణ ఉద్యమం కొనసాగిస్తామని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టిఎస్ జిల్లా అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధానకార్యదర్శి జెట్టి సుభాష్ లు తెలిపారు. పండితుల ఐక్య వేదిక పిలుపుమేరకు నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న 99 మంది తెలుగు, హిందీ పండిట్‌లతో పాటు 20 మంది పీఈటీలు కూడా పాల్గొన్నారని తెలిపారు. తెలుగు, హిందీ, ఉర్దూ పండిట్‌లు అందరు 9, 10 తరగతుల నిలిపివేసి తమ యొక్క నిరసన ను ప్రభుత్వానికి తెలియజేయడం రెండో రోజు కూడా కొనసాగిందని వారు పేర్కొన్నారు. ఇప్పుడు చేపట్టే ప్రమోషన్లలో భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వకుంటే ప్రమోషన్లు ఇచ్చే వరకు ఉద్యమం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

మంగపేట రూరల్ ప్రభాతవార్త:



గురువారం రోజున మంగపేట మండలం లోని రాజుపేట జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను రాజుపేట గ్రామ పెద్దలు యడ్లపల్లి నరసింహారావు, ముద్దం అశోక్‌రెడ్డి, మంగపేట మెడికల్ షాప్ యాజమాని గఫర్ ఖాన్ కలసి 40 పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, ఇతర ఉపాధ్యా బృందం తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక వసతులు కల్పించాలి


కోల్‌బెల్ట్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజిలో మౌళిక వసతులు కల్పించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇంచార్జి నాగుల అరవింద్ డిమాండ్ చేశారు. గురువారం కాలేజిని సందర్శించిన అనంతరం మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఐదు కాలేజిలుండగా అందులో సరియైన సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భూపాలపల్లి కాలేజిలో అటెండర్, స్వీపర్ లేక కాలేజి అస్తవ్యస్తంగా మారిందని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించి నేటి వరకు అమలు చేయటం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, రఫీక్, సాగర్, నితిన్ పాల్గొన్నారు.

## అర్హులైన వారికి భూసేకరణ పరిహారం పంపిణీకి చర్యలు

భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



అర్హులైన వారికి భూసేకరణ పరిహారం అందేలా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. గురువారం సమావేశ మందిరంలో సీఎంఓ, ఇరిగేషన్ శాఖ ఓఎస్‌డి మనోహర్, కాళేశ్వరం ఈఎన్‌సి నల్ల వెంకటేశ్వర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో 100 మీటర్ల ఎఫ్‌ఆర్‌ఎల్ లెవల్ మేర భూసేకరణ ప్రక్రియ చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, జిల్లాలో 445 ఎకరాల 22 గుంటల భూమి సేకరించాల్సి ఉందని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైన నిధులను ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందని అన్నారు.




## మన ఫౌండేషన్‌ను కాపాడుకుందాం..




ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

మన ఫౌండేషన్‌ను కాపా డుకుందాం యూని వర్శిటీ ముఖ్యం అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో నూతనంగా నియామకమైన అడ్జెంట్ ఫాకల్టీ నియామక ఉత్తర్వులు వారికి అందచేస్తూ సంబంధిత విభాగ అధిపతులు, ప్రిన్సిపాల్స్ అధికారులతో మాట్లాడారు. అడ్జెంట్ ఫాకల్టీతో విభాగాల విలువ మరింత పెరుగుతుందని, విభాగాలు స్వాగతించాలని అన్నారు. అడ్జెంట్ ఫాకల్టీ నియామకంతో పరిశోధన నైపుణ్యాలు పెరుగుతాయని, అడ్జెంట్ ఫాకల్టీ టీచింగ్‌లో సహకరిస్తారని, వారి నిష్ణాతను వినియోగించుకోవడం జరుగుతుందని, స్టూడెంట్స్ కౌన్సిలింగ్‌లో నూతన కోర్సుల తయారీలో, పాఠ్యాంశాలు, బోధనలో, పరిశోధనల్లో, జాతీయ అంతర్జాతీయ సంస్థలతో ప్రాజెక్టుల సెమినార్, కాన్ఫరెన్స్, వర్క్‌షాపుల నిర్వహణ పాల్గొనడం చేస్తారని తెలిపారు. వీరి నియామకం ఒక సంవత్సర కాలం ఉంటుందని తెలిపారు. నేడు అడ్జెంట్ ఫాకల్టీ నియామకం పొందిన వారిలో ఎమెరిటస్ ఆచార్యులు ఆచార్య ఎ.సదానందం, ఆచార్య ఎన్.రామనాథ్ కిషన్, ఆచార్య ఎన్.రామస్వామి, ఆచార్య ఎస్.రాంరెడ్డి, ఆచార్య టి.శ్రీనివాసులు, ఆచార్య గంగాధర్‌రెడ్డి, ఆచార్య టి.శ్రీనివాసరావు, ఎం.అంజయ్య, దామోదర్‌రావు, అచ్చయ్య, వి.కృష్ణారెడ్డి ఉన్నారు.

## నవీన్ మిట్టల్‌కు అభినందనలు తెలిపిన కేయూ ఈసీ మెంబర్స్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర కాలేజ్ ఎట్ సెక్రటరీ కాకతీయ యూనివర్శిటీ పాలకమండలి సభ్యులు ఐఏఎస్ నవీన్ మిట్టల్‌కు కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ గుండాల మదన్‌కుమార్, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ చంద్రమౌళి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియచేశారు.

## సీఎంఆర్ చెక్కును చెన్నయ్యకు అందించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



మంగపేట రూరల్ ప్రభాతవార్త:

బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇన్చార్జి కుసుమ జగదీష్ చొరవతో మంజూరు చేయించిన సిఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనగకుంట గ్రామానికి చెందిన ఇర్ప చెన్నయ్య రూ.23వేలు మంజూ అయిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ కుడుముల లక్ష్మినారాయణ. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు వరం అని, ప్రవేటు హాస్పిటల్లో వైద్యం పొంది ఆర్థికంగా అప్పుల పాలైన వారిని ఆదుకునే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకం పేదల అభ్యున్నతికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లూర్ దేవస్థాన డైరెక్టర్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు తోలేం నరసింహారావు, మల్లూరు దేవాస్థానం డైరెక్టర్ యర్రంశెట్టి రామకృష్ణ, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# రూ.15 కోట్లతో నిర్మించనున్న కుల సంఘాల భవనాలు

### - ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కుల సంఘాల అభివృద్ధే ధ్యేయంగా రూపాయలు 15 కోట్లతో కుల సంఘాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.15 కోట్లతో కుల సంఘాల భవన నిర్మాణాలు టీయుఎఫ్‌డీసీ నిధుల నుండి కేటాయింపులు జరుగుతున్నట్లు వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోర్ట్‌కు వెళ్లి స్టే తెచ్చినప్పటికీ బడ్జెట్ నుండి ప్రత్యేక నిధులు, 15 నెలల కాలంలో కుల సంఘాల భవనాల పూర్తి చేసి ప్రజల చేతుల్లో పెడతానని నిన్నటి బడ్జెట్ చూస్తే దేశంలోని రైతుల పరిస్థితిని మోది ప్రభుత్వం అదోగతం చేస్తుందని ఇది ముమ్మాటికి ఆధాని బడ్జెట్ రూ. 45 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.4 కోట్ల ప్రజల బడ్జెట్ ఎంతో మీరే చెప్పాలన్నారు. ఉపాధిహామి వంటి వ్యవసాయ అనుబంధ పనులకు బడ్జెట్‌లో కేటాయించక పోవడం వల్ల గ్రామీణ వ్యవసాయం రంగాన్ని చిన్నభిన్నం చేశారన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రపూరితమైన బడ్జెట్ అన్నారు. కేంద్ర ప్రబుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేసిఆర్‌కి టార్గెట్ చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదన్నారు. విద్యుత్ డిస్కంల పేరుతో... మోటర్ల మీటర్లు పెట్టమంటున్నారు. ఇదీ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని నిన్నటి దాక బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించిన బిజెపి నాయకులు ఇప్పుడు పత్తలేకుండా పోయారు. రైతుబంధును కాపీ కొట్టిన మీరు బడ్జెట్‌లో ఏమి చేశారు. డిల్లీ నుండి నాయకులు వస్తున్నారు. పోతున్నారు. ఒక్కడు కూడా పైసా తేడు.. రా గాడిద.. పో గాడిద.. లాగా ఉంది బిజెపి నాయకుల పరిస్థితి షర్మిల చెప్పుల దుకాణం యజమాని లాగా మాట్లాడుతుంది. కేసిఆర్‌కు బూట్లు కొనిచ్చే అంత పెద్దదానివా నువ్వు అన్నారు. ముఖ్యమంత్రి మీతో పాదయాత్ర చేసారా...? కాస్త నోటి దురుసు తగ్గించుకో అన్నారు. నేను పులివెందులకు వస్తాను.. మీ అన్న అక్కడ ముఖ్యమంత్రి కదా.. మరి మీ అన్న వస్తాడా నాతో.. మీ నాన్న రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసాడు కానీ ఎప్పుడు నీలాగా చిల్లర మాటలు మాట్లాడలేదు. షర్మిల గతంలో ఆగిపోయిన పాదయాత్రకు ఆమె బాధ్యురాలు. షర్మిల పాదయాత్రపై బీఆర్ఎస్‌కు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మేము కోర్ట్ తీర్పును గౌరవిస్తాం, పాదయాత్ర చేసుకోవచ్చు. కానీ నిరాధారమైన, అసత్యమైన, వ్యక్తిగత ఆరోపణలు చేస్తే మాత్రం ఊరుకునేది లేదన్నారు. ప్రజా సమస్యలపై ఎవరైనా మాట్లాడవచ్చన్నారు. ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్‌పైనే వారి కుటుంబ సభ్యులపై రెచ్చగొట్టే వాఖ్యలు చేస్తే మీ పాదయాత్రను ఖచ్చితంగా అడ్డుకుంటామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీలు ఎవరైనా ప్రజా సమస్యలపై మాట్లాడవుచ్చు, పాదయాత్రలు కూడా చేయవచ్చు.. కానీ రాజకీయ దురుద్దేశంతో తెలంగాణ అస్థిత్వాన్ని ఉద్యమ నేపథ్యాన్ని ఉద్యమకారులను అవమానించే విధంగా మాట్లాడితే ప్రజా క్షేత్రంలో మీకు నిరసన తప్పదన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ నల్ల మనోహర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి రాష్ట్ర సభ్యులు రాయిడి రవీందర్‌రెడ్డి, సొసైటి చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, గ్రంధాలయ సంస్థ డైరెక్టర్లు గంప రాజేశ్వర్‌గౌడ్, పుట్టపాక కుమారస్వామి, నాయకులు గుంటి కిషన్, బండి రమేష్, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, రావుల సతీష్, గోనె యువరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హామీలకు పాలనకు పొంతన లేని కేసిఆర్ ప్రభుత్వం

### రైతన్నలను నట్టేట ముంచిన బీఆర్ఎస్ ప్రభుత్వం

### 24గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా



నల్లబెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఇచ్చిన హామీలను విస్మరించి వాటికి పొంతన లేకుండా ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన కొనసాగిస్తూ తెలంగాణ ప్రజలను రైతులను నట్టేట ముంచుతున్నారని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు భూంపెల్లి దేవేందర్‌రావు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్ ఇస్తానని కోతలు విధిస్తున్న తరుణంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం 24గంటల వ్యవసాయ విద్యుత్‌ను అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మండలంలోని జాతీయ రహదారిపై పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవేందర్‌రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతే రాజు అన్న కేసిఆర్ కనీసం రైతులను పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలకు హామి ఇచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఆ హామీలను నీటి మూటలుగా చేస్తూ హామీలకు, పాలనకు పొంతన లేకుండా కొనసాగిస్తున్నారని వారు ఎద్దేవా చేశారు. గతంలో రైతులు అకాల వర్షంతో పంట నష్టపోయి అన్నమో రామచంద్ర అని ఇబ్బంది పెడుతున్నప్పటికి ఇప్పటి వరకు నష్టపరిహారం చెల్లించకపోవడం శోచనీయమన్నారు. 24గంటలు నిరంతరం వ్యవసాయానికి కరెంటు ఇస్తామని కనీసం 9గంటల విద్యుత్‌ను సరఫరా చేసిన పాపాన పోలేదన్నారు. ఓ పక్క యాసంగి పంటలు ఎండి పోతుంటే మరోపక్క ముఖ్యమంత్రి కేసిఆర్ సభలు, ఆర్భాటాలతో కాలయాపన చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అదేవిధంగా ప్రస్తుత యాసంగి సీజన్‌లో 24గంటల విద్యుత్ రైతంగానికి అందించి పైరులు ఎండిపోకుండా చూడాలని లేని పక్షంలో రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అవోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, ఉపాధ్యక్షుడు పెంతల కొమురారెడ్డి, కార్యదర్శులు రాంమూర్తి, బొట్ల మొగిళి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పార్టీల అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు రాస్తారోకో నిర్వహించడంతో పాటు ఎడ్ల బండ్లతో పాటు ప్రభుత్వానికి నిరసనలు తెలియజేశారు.

# గ్రామ గ్రామాన బిజెపి పార్టీని భలోపేతం చేయాలి



దుగ్గొండి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీని భలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుదవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు చేయూతనిచ్చే విధంగా ప్రవేశపెట్టారన్నారు. బడుగు బలహీణ వర్గాలకు ప్రాముఖ్యత కల్పిస్తూ ప్రవేశపెట్టడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరిచే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు నల్లబెల్లి సుదర్శన్, మండల ప్రదాన కార్యదర్శి ముకిడె ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధి మాచర్ల దేవేందర్‌గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పెంచాల సతీష్, శక్తి కేంద్ర ఇంచార్జిలు ఏరుకొండ కరుణాకర్, బొల్లంపల్లి రాము, నల్ల రవీందర్, వడ్డెపెల్లి కృష్ణ, సొడారపు సారంగపాణి, కొలగాని రవి, గోగుల ప్రకాష్‌రెడ్డి, కొత్తపెల్లి శివ, కందకట్ల శ్రీను, వేమురి శ్రావణ్, శ్రీకాంత్, గొటికె యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.




## నామమాత్రంగా మండల సభ



చెన్నారావుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షుడు, చెన్నారావుపేట ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన ప్రగతి నివేదికను సభలో చదివి వినిపించారు. సర్వసభ్య సమావేశానికి ఇద్దరు ఎంపిటిసిలు గైర్హాజరు కాగా ముప్పై మంది సర్పంచ్‌లకు గాను నలుగురు మనఆరతమే హాజరయ్యారు. వ్యవసాయ బావి ఒకరి పేరు మీద భూమి మరొకరి పేరు మీద ఉండడంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని జడ్పిటిపి పత్తినాయక్, సభ్యులు ఉద్యానవన శాఖాధికారి జ్యోతి దృష్టికి తీసుకొచ్చారు. లింగాపురం మండలంలోని ఎస్సీ కాలనీకి చెందిన 20మందిపై విద్యుత్ అధికారులు కేసులు నమోదు ఎందుకు చేశారని, మీటర్లు లేకపోతే వాళ్లకు అవగాహన కల్పించి కొత్త మీటర్లు తీసుకునేలా చూడాలని కానీ కేసులు నమోదు ఎలా చేసారని ప్రశ్నించగా ప్రతి ఏఈకి 20 కేసులు నమోదు చేయాలని టార్గెట్ ఉంటుందని మా పరిస్థితి కూడా అర్థం చేసుకోవాలని ఏఈ జోగానంద్ అన్నారు. అలాగే త్రీఫేజ్ కరెంటు సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఖాదరుపేట సర్పంచ్ అనునుల కుమారస్వామి ప్రశ్నించగా అంతటా ఇదే పరిస్థితి ఉందని రాభోయే రోజుల్లో సరఫరా మెరుగ్గా ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత సమావేశంలో కొత్త గ్రామాల్లో రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని తీర్మానించామని వాటి పరిస్థితి గురించి డిప్యూటి తహసీల్దార్ మధుసుధన్‌ను సభ్యులు ప్రశ్నించగా వాటి గురించి కలెక్టర్ నోటీసులో ఉంచామని ప్రభుత్వ ఎప్పుడు అనుమతి ఇస్తే అప్పుడు వాటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. అలాగే నీటి పారుదల శాఖ నుండి ఐబీ ఏఈ.సురేష్‌ను పలువురు సభ్యులు ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్‌లో నీళ్లు ఎప్పుడు వదులుతారని ప్రశ్నించారు. సర్పంచ్‌లు హాజరుకాకపోవడం, వచ్చిన వారిలో కొందరు మధ్యలోనే వెళ్లిపోవడంతో ఖాళీ కుర్చీలు ఎక్కువగా కనిపించాయి. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తినాయక్, ఎంపిడివో భారతి, డిప్యూటి తహసీల్దార్ మధుసూదన్, ఇంచార్జి ఎంపివో ప్రకాష్, మండల కోఆప్షన్ సభ్యులు ఎం.ఎ.గఫ్ఫార్, ఎంపిటిసిలు విజేందర్‌రెడ్డి, రమేష్, మహేందర్, శ్రీను, రమ, కేశవరెడ్డి, లక్ష్మీ, రాజన్న, సర్పంచ్‌లు కుమారస్వామి, సమ్మునాయక్, రమేష్, భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వేతనాల పెంపు కోసం కొనసాగిన రెండవ రోజు సమ్మె



నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

నర్సంపేట డివిజన్ రైస్ మిల్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేతనాల పెంపు కోసం జరుగుతున్న రెండవ రోజు సమ్మె సందర్భంగా తాళ్ల చంద్రశేఖర్ అధ్యక్షతన నర్సంపేటలో అంగడి సెంటర్లో కార్మికులతో జరిగిన జనరల్ బడీలో మాట్లాడుతున్న ఏఐఎఫ్‌టియు(న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేష్ మాట్లాడుతూ వెంటనే వేతనాలు పెంపు చేసి కార్మికుల ప్రయోజనాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మిల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు తాళ్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గిన్నారపు కుమారస్వామి, కోశాధికారి దిడ్డి బుచ్చిరాములు, ఉపాధ్యక్షులు మేడిపల్లి కిరణ్, గురిజాల వెంకటరెడ్డి, ముఖ్య సతహాదారులు పోశాల కోటేశ్వర్, పెరుమాండ్ల నర్సయ్య, సహాయ కార్యదర్శులు నల్ల శ్రీను, గంధం శరత్‌బాబు, దూలం సాంబయ్య, కార్యవర్గ సభ్యులు అనుముల సురేందర్, కొటిపాకల యాకయ్య, మండల స్వామి, కంచర్ల సమ్మయ్య, భూవనగిరి సురేష్, సముద్రాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం:ఎస్ఎఫ్ఐ



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) మంగపేట మండల 9వ మహాసభ నిర్వహించారు. మహాసభకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్.రవి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని, ప్రైవేటు బడా బహుళ జాతి విద్యాసంస్థలతో కుమ్మక్కై విదేశీ విద్యాసంస్థలను దేశానికి, రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నారన్నారు. ఈసారి జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాల్లోనైనా రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు, దేశ జడిపిలో 10 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలన్నారు. విద్యా ప్రైవేటీకరణను ఆపాలన్నారు. విద్యార్థులకు ఫెలోషిప్స్, స్కాలర్షిప్స్,రీయింబర్స్మెంట్ ఇవ్వడంలో తీవ్రంగా జాప్యం జరుగుతోందన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ, కాషాయీకరణను ప్రోత్సహిస్తోందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కమిటీని ప్రకటించారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా హేమంత్, మండల కార్యదర్శిగా వి.సిద్దు, ఉపాధ్యక్షుడిగా హేమంత్, యుగాందర్, సహాయ కార్యదర్శి రాకేష్, వినయ్, మేరాజ్ ఖాన్ ఎన్నికైనట్లు తెలిపారు. 15 మందితో మండల కార్యవర్గం ఐదుగురితో కార్యదర్శి వర్గం ఏర్పాటైందని అన్నారు మండలంలోని విద్యారంగ సమస్యలపై నూతనంగా ఎన్నికైన కమిటీ పని చేస్తుంది అన్నారు. ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీలో అధ్యక్ష కార్యదర్శులు సిద్దు, హేమంత్, ఉపాధ్యక్షులు రాకేష్, సహాయ కార్యదర్శి వినయ్, కమిటీ సభ్యులు వినయ్, సాయికిరణ్, గర్ల్స్ రంగం నుంచి గర్ల్స్ కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నారు. కన్వీనర్గా కీర్తన, కోకన్వీనర్గా రూపశ్రీ, కమిటీ సభ్యులు శ్రావణి, దీపిక, సౌమ్య, స్పందన తదితరులు పాల్గొన్నారు. 60 బంది విద్యార్థులు మహాసభకు ప్రతినిధులుగా హాజరయ్యారు.

# దినోత్సవానికే పరిమితమవుతున్న దివ్యాంగుల జీవితాలు



**ములుగు టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** ప్రత్యేక రాష్ట్రం వస్తే దీనస్థితిలో ఉన్న దివ్యాంగుల కుటుంబాల జీవితాలు మారు తాయనుకుంటే దివ్యాంగుల దినోత్సవాన్ని మాత్రమే ఆర్భాటాలతో నిర్వహించి తెలంగాణ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని దివ్యాంగుల హక్కుల వేదిక వ్యవస్థాపకులు, తెలంగాణ ఉద్యమకారులు రాయబారపు రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యపు భావనతో దివ్యాంగుల బాగోగులను విస్మరించడం సరైందికాదన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ సంఘాల నాయకులను జిల్లా అధి కారులు శాలువాలతో సత్కరించడం వలన దివ్యాంగుల జీవితాలు మారవని,సమస్యల పరిష్కారం కోసం అధికారుల దగ్గరికి పోతే పట్టించుకునే నాధుడే ఉండడని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగుల కుటుంబాలు అన్నిరంగాల్లో వెనుకబడిపోవడంతో వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా లేకుండా పోయిందని అన్నారు. ఈ ప్రభుత్వం నిమ్న వర్గాలకు ఇచ్చిన ప్రాముఖ్యతను దివ్యాంగులకు ఇవ్వకపోవడం విడ్డూరమే కాక, బంగారు తెలంగాణ అని గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. దివ్యాంగుల కడుపు కొట్టి కార్పోరేట్ వ్యవస్థలకు ప్రభుత్వం కొమ్ముకాస్తుందని అన్నారు. దివ్యాంగుల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్న అధికారులపై చర్యలు శూన్యమని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి దివ్యాంగుల జీవితాల్లో పెనుమార్పులు తీసుకురావాలని ఆయన కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషిచేయాలి



**ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్**

ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త : ములుగు నియోజకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శులుగా వెంకటాపూర్ మండలానికి చెందిన గోవింద రాజు కుమార్, కొత్తగూడ మండలానికి చెందిన గుగులోతు రమేష్ను నియమిస్తూ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీశ్వర్ గురువారం మల్లంపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని తెలిపారు. యువజన విభాగం క్రియాశీలకంగా వ్యవహరించాలని, ప్రభుత్వానికి ప్రజలకు ఒక అనుసంధాన కర్తగా పనిచేయాలని సూచించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు బాదం ప్రవీణ్, ములుగు మండల యువజన విభాగం నాయకులు బైకాని సాగర్, నియోజకవర్గ యువజన విభాగం సమన్వయ కర్త మహేష్, ఎంపీటీసీలు మాచర్ల ప్రభాకర్, తోగరు అశోక్, సర్పంచ్ చందా కుమారస్వామి, బిఆర్ఎస్వై రేణిగుంట్ల సురేష్, యూత్ నాయకులు కుమారస్వామి, తిరుపతి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి



**ములుగు టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** క్షేత్రస్థాయిలో ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు పారితోషికాల విధానాన్ని రద్దు చేసి కనీస వేతనాలు అమలు చేయాలని, ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆశా యూనియన్ అధ్యక్షురాలు రత్నం నీలా దేవి,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలు జిల్లాలోని అన్ని పిహెచ్సీల ముందు ధర్నా చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రతినిధులకు లేని పారితోషికాల పద్దతి, ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాలకు ఎందుకని ప్రశ్నించారు. ఆశాలకు హెల్త్ కార్డులు జారీ చేయాని, ఏరియా ఆసుపత్రిలో భోజన సదుపాయాన్ని కల్పించాలని అన్నారు. పెండింగ్లో ఉన్న పీఆర్సీ విడుదల చేయాలని, అర్హులైన ఆశాలను సెకెండ్ ఏఎన్ఎంగా తీసుకోవాలని డిమాండ్ చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో ఆశాల సమస్యలకు పరిష్కారం చూపక పోతే 106 రోజుల సమ్మెకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రావ్య, నాగవల్లి, చంద్రావణి, సరిత, నాగలక్ష్మి, పావ, నాగమణి, సత్యవతి, సంధ్య, పద్మ, జ్యోత్స్న, స్వాతి, కవిత,మల్లిక,రమాదేవి, నసీమా తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ ఉద్యోగ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ



**ములుగు టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగ సంఘం 2023 ములుగు జిల్లా క్యాలెండర్ను ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ చేతుల మీదుగా గురవారం జెడ్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ ప్రసూన రాణి, సీపీఎస్ ఉద్యోగ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రజినీకాంత్, టీఈఏ జిల్లా అధ్యక్షుడు గుల్లగట్టు సంజీవ, టీఎస్ సీపీఎస్ ఈయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు మదుగూరి నాగేశ్వర్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వినిత్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఎస్పీని కలిసిన ట్రస్టు చైర్మన్ రమేష్



**ములుగు, ఫి బ్రవరి 2, ప్రభాతవార్త :** ములుగు జిల్లా నూతన ఎస్పీగా నియమితులైన గౌస్ ఆలంను శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్టు చైర్మన్ బాడిశ నాగ రమేష్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం ట్రస్టు బోర్డు మాజీ డైరెక్టర్ పెండ్యాల ప్రభాకర్, సభ్యులు బాడిశ నవీన్, ఆదినారాయణ, ఇందారపు రమేష్, మునిగాల మహేష్, బోడ ప్రవీణ్, కొమరం నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రూట్ ఫారం సమ్మక్క సారలమ్మ జాతర తిరుగువారం

**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని ఫ్రూ ట్ ఫారం సమ్మక్క సారలమ్మ జాతర తిరుగువారం కార్యక్రమం పూజారి, గ్రామ సర్పంచ్ ఈసం సమ్మయ్య ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ జాతర తిరుగువారం కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డు గ్రహీత రేండ్ల సంతోష్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాజా సంచాలు కాలుస్తూ, మేళతాళాలతో బోనాలతో తిరుగువారం నిర్వహించారు. ఈ సంధ్బంగా సంతోష్ మాట్లాడుతూ ఫ్రూట్ ఫారం గ్రామంలో గత కొన్నేళ్లుగా సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల సాంబశివరావు, ఈసం శివ, బొడిగ రఘువీర్, రావులమ్మ, ఈసం దీపిక, కార్తీక్, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఎఎస్పీని కలిసిన జ్వాలా యూత్



**మంగపేట ఫిబ్రవరి2, ప్రభాతవార్త** నూతనంగా నియామకమైన ఏటూర్నాగారం ఎఎస్పీని మంగపేట జ్వాలాయూత్, ట్రస్ట్ అధ్యక్షులు, సభ్యులు మర్యాద పూర్వకంగా ఆయన కార్యాలయంలో గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ తెలిపారు. ములుగు నియోజక వర్గంలో నూతనంగా భాధ్యతలను స్వీకరించిన అధికారులను కలిసి వారికి శుభాకాంక్షలు చెప్పడం జరుగుతుందని అందులో బాగంగానే ఎఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ను కలవడం జరిగిందని తెలిపారు. మన గురించి పని చేస్తున్న అధికారులను కలవడం మన భద్యతగా భావిస్తామని తెలిపారు. ఆయన వెంట యూత్ గౌరవ సలహాదారులు చెట్టుపల్లి ముకుంధం, సభ్యులు బోడ జయరాజ్, ఎల్పీ కిరణ్, కూతట్ల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 5న జరిగే కళాకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

**ములుగు టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** ములుగు జిల్లా కేంద్రంలోని మహర్షి కళాశాల ఆవరణలో ఈ నెల 5న, ఉదయం 11 గంటలకు జరిగే కళాకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కళాకారుల సీనియర్ నాయకులు రామంచి రాణాప్రతాప్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నూతన ములుగు జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.ఈ ఎన్నిక కార్యక్రమంలో ములుగు జిల్లాలోని కళాకారులందరూ అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మరింత సమాచారం కోసం 9866579944 నంబర్లో సంప్రదించాలని తెలిపారు.ఆయన వెంట కళాకారులు ఎండీ రహీమోద్దీన్, వెంకట్రామ్, రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న, మోతె రమేష్, పారనందుల ఈశ్వర్ప్రసాద్లు ఉన్నారు.

# శతాబ్ధి క్రితం వేసిన (నాభిశిల) బొడ్రాయి వెలికితీత

**బైండ్ల పూజారులతో గోదావరిలో నిమజ్జనం**

**మహబూబాబాద్,ప్రభాతవార్త:**
గత కొన్ని సంవత్సరాల క్రితం మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని పాతబజారు ప్రాంతంలో పూర్వీకులు గ్రామం సుభిక్షంగా ఉండడం కోసం నాభిశిలను (బొడ్రాయి) గ్రామదేవతను వేదపండితులచే ప్రతిష్టించారు. అయితే అప్పటి నుండి ఇప్పటివరకు ఈ వేడుకలను నిర్వహించకపోవడంతో గత కొన్ని రోజుల క్రితం జిల్లా కేంద్రానికి చెందిన కొంతమంది పురప్రముఖులు అందరితో చర్చించి మళ్లీ నూతనంగా బొడ్రాయి గ్రామ దేవతను నెలకొల్పాలని నిర్ణయం తీసుకొని ఈ నెల 1 నుండి 5వ తేదీ వరకు రోజుకో విధంగా బొడ్రాయి గ్రామ దేవతకు వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం పూర్వీకులు నెలకొల్పిన నాభిశిల బొడ్రాయి గ్రామదేవతను బైండ్ల పూజారులచే వేదమంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలోనే వెలికితీసారు. అనంతరం వెలికితీసిన నాభిశిలను రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలంలోని గోదావరి పవిత్ర నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బైండ్ల పూజారులు గంగుల శ్రీనివాస్, సుధీర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు. అలాగే నేడు బొడ్రాయి పున:ప్రతిష్టలో భాగంగా ఇంటి ఆడపడుచులచే మధ్యాహ్నం 2 గంటల నుండి 4వ తేదీ మధ్యాహ్నం వరకు భక్తిశ్రద్ధలతో బిందెడు నీళ్లను తీసుకొచ్చి జలాభిషేకం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు యాగశాల వద్ద కుంకుమ పూజ కలదు. కావున ప్రజలందరూ ఈ పూజకు భక్తులందరూ హాజరు కావాలని కోరారు.



# వచ్చేది పది పరీక్షలే

**కాలయాపనతో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం**

**పాఠాలు పక్కన పెట్టి వ్యాపారంపై చర్చలే**

**ఉపాధ్యాయుల వ్యవహారశైలి పట్ల తల్లిదండ్రుల ఆగ్రహం**

**కొంతమంది ఉపాధ్యాయులు పాఠశాలగదిలోనే సెల్‌ఫోన్‌లో ముచ్చట్లు**

**విద్యాశాఖ పర్యవేక్షణ చేయకుంటే విద్యార్థుల భవిష్యత్తు ఆగం**

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:**
కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు లక్షల్లో జీతాలు పొందుతూ పేద విద్యార్థుల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్నారని చర్చించుకుంటున్నారు. ప్రతి రోజు పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా సొంత వ్యాపారాలపై బయటి వ్యక్తులతో తమ సెల్‌ఫోన్ల ద్వారా పాఠశాల గదిలోనే ముచ్చట్లు పెడుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. మరికొంతమంది ఉపాధ్యాయులు మాత్రం ఉద్యోగ విధి ధర్మాన్ని పాటించకుండా విశ్రాంతి కోసం ఏదో నామమాత్రంగా చేయాలనే ఉద్దేశ్యంతో పాఠశాలకు వస్తున్నామని చర్చించుకున్న సందర్భాలు ఉన్నాయి.

అసలే పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో విద్యార్థుల చదువు పట్ల అశ్రద్ధ చూపి సొంత వ్యాపారాలపై ఎక్కువ సమయం కేటాయించడం వలన విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం పాఠశాలల ప్రారంభం జూన్ మాసంలో మన ఊరు మన బడి అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి తిరిగి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మన ఊర్లోనే మన బడిలోనే ఆంగ్ల విద్య కూడా ఉందని నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పి పాఠశాలలో చేర్పించుకుంటారు. ఆ తర్వాత ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన పాటించకుండా విద్యార్థులకు సిలబస్ పూర్తి చేయకుండా వారి విధులను విస్మరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కొంతమంది ప్రభుత్వ సెలవుల పేరుతో వెళ్లి విద్యార్థులకు నష్టం జరిగేవిధంగా వ్యవహరిస్తున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే నాకు సెలవులు ఉన్నాయి. వాటిని నేను ఉపయోగించుకుంటున్నాను అంటూ పొంతన లేని సమాధానం చెపుతుంటారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు పదవ తరగతి పరీక్షల సమయం తక్కువగా ఉండడం వలన విద్యార్థుల చదువుల పట్ల పర్యవేక్షణ చేపట్టి పాఠశాలలకు ఎగనామం ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# జాతరలో భక్తజన సందడి





**గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**
మండలంలోని వట్టెవాగు చింతలగట్టు మినీ మేడారం జాతరలో జన సందడి పెరిగింది. మాఘ పౌర్ణమిని సమ్మక్క పున్నమిగా ఉత్సవం జరుపుకోవడం ఆదివాసీలకు, సమ్మక్క భక్తులకు ఆనవాయితి. ఇందులో భాగంగా గత సంవత్సరం ఇదే మాసంలో ప్రధాన జాతర జరగగా ఈ సారి మినీ జాతర నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ జాతరను ఈనెల 1 నుండి ఘనంగా ప్రారంభించారు. రెండవ రోజు గురువారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. వివిధ ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య పూర్తి అటవీ ప్రాంతంలో జరిగే ఈ జాతరకు తరలివచ్చే భక్తులు వనదేవతల దర్శనం తర్వాత ఇక్కడే వంటలు చేసుకొని తినిపోతుంటారు. భక్తుల అవసరాల నిమిత్తం అన్ని రకాల దుకాణాలు కూడా ఇక్కడ వెలిసాయి. జాతర వచ్చిందంటే నాలుగు రోజుల పాటు దేవతల పూనకాలతో ఊగిపోయే శివసత్తులు కూడా వివిధ ఆదివాసీ గ్రామాల నుండి గురువారం చింతలగట్టుకు తరలివచ్చి తల్లులను దర్శించుకొని తమదైన రీతిలో పూజలు జరిపారు. జాతర ప్రాంగణంలో ఒక సమ్మక్క, సారాలమ్మ తల్లుల గద్దెలే కాకుండా గోవిందరాజులు, పగిడిద్దరాజు, నాగులమ్మ దేవతల గద్దెలు కూడా ఉన్నాయి. భక్తులు ఈ గద్దెలపై ఉన్న శక్తి పీఠాలకు పసుపు కుంకుమలు, నూతన వస్త్రాలు, బంగారం (బెల్లం) సమర్పించుకొని కొబ్బరికాయలు కొడతారు. ప్రతి గద్దె వద్ద ఉన్న జాతర పూజారులు భక్తులకు కుంకుమ బొట్లు పెడుతూ దీవెనలిస్తుంటారు. మొత్తానికి గురువారం నాటి రెండవరోజు జాతర భక్తుల కోలాహలం మధ్య ప్రశాంతంగా ముగిసిందని జాతర కమిటి, పూజారుల కమిటిల అధ్యక్షులు పెనక నాగయ్య, దారం సిద్దు తెలిపారు.

# మిర్చి రైతులకు సహకరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్**

**మహబూబాబాద్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:**



మిర్చి రైతులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా వినియోగదారుల సమాచార అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమాచార కేంద్రం నందు వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారాలు మొదలగు అంశాలపై విపులంగా చర్చించి మిర్చి పంటకు గిట్టుబాటు ధరను అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా మిర్చి మార్కెట్ యార్డులలో వినియోగదారులకు అవసరమైన వాటర్, కరెంట్ వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, అధికారులు నరసింగరావు, సుధాకర్, షేక్ జాని, తదితరులు పాల్గొన్నారు.

## గొర్ల కాపరుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా అధ్యక్షుడు ముస్కె వెంకటేశ్ యాదవ్**

**ఎల్కతుర్తి ప్రబాతవార్త ఫిభ్రవరి 02:**
గొర్ల కాపరుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ముస్కె వెంకటేశ్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్ల కాపర్ల సంఘంకోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేయాలని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రభుత్వమే భాద్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉచితంగా గొర్లకు మందుల పంపిణీ చేయాలని ఐదు ఎకరాల భూమితో పాటు నీటి తొట్టీలను ఏర్పాటు చేమాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ యాదవ్, పల్లెవేని రాజు యాదవ్, విజయ్ యాదవ్, బిజెపి నాయకులు ఎర్రోల్ల రాజు, కొమురయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన పోలీస్ కమీషనర్



**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 02:**
అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెసిఆర్ ప్రిమియర్ లీగ్ పేరుతో హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ సమీపంలోని ఓ మైదానంలో నిర్వహించనున్న వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం వరంగల్ పోలీస్ కబీషనర్ ఎ.వి రంగనాథ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భౌలింగ్ వేయగా కమీఫనర్ బ్యాటింగ్ చేసి సందడి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతను క్రీడారంగంలో ప్రోత్సహించడానికి ఇలాంటి టోర్నమెంటలు ఎంతో ఉపయోగ పడుతాయని ఈ టోర్నమెంటులో వర్ధన్నపేట నియోజకవర్గం కాకుండా ఉమ్మడి జిల్లా నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో గెలిచిన వారకి మొదటి బహమతి ఒక లక్ష, రెండవ బహుమతి యాభైవేలు, సూపర్ 8కు చేరిన ప్రతి టీంకు పదివేల నగదు అందజేయడం జరుగుతుందని అన్నారు. సామాజిక సేవలతో పాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సెక్రెటరి అరూరి విశాల్ అభినందనీయుడని అనానరు.

## సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో ధర్నా

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 02:**
మండల కేంద్రంలోని చింత గట్టు క్యాంపు కరెంటు సబ్‌స్టేషన్ మందు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గుమ్మరాజుల రాములు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఎసిడ లి పేరుతో దోచుకుంటున్న అదనపు కరెంటు బిల్లులను వెంటనే రధ్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎసిడి పేరుతో కరెటు బిల్లులను వసూలు చేయడం అన్యాయమని సామాన్య ప్రజానీకానికి అదనపు భారమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మంద సుచందర్, దేవరకొండ రమేశ్, జూకంటి పద్మ, సమన్, సరేందర్, లత, మౌనిక, అనిఫా, శ్రీనివాస్, రామ బిక్షపతి, శివ తదితరులు పాల్గొన్నారు.

# కుండ చికెన్ కుమార్ చిత్రం ప్రారంభం

**చులకనతో చిన్న చిత్రాలను చూడకూడదు..జీవిత రాజశేఖర్**

**తెలంగాణలో కళాకారులకు కొదవలేదు.జడ్పిచైర్మనన సుధీర్ కుమార్**

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిభ్రవరి 02:**
మండలంలోని కొత్తూరు శివారులో కుండా చికెన్ కుమార్ చలన చిత్రాన్ని గురువారం పంచముఖ ఆంజనేయ దేస్థానం ఆవరణలో ప్రముక సినీ నటులు జీవిత రాజశేఖర్, జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్‌లు ప్రారంభించారు. మండలంలోని కొప్పూరు గ్రామ వాస్తవ్యుడు డా.గద్దకుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సంధర్భంగా ముఖ్య అతిదులు మాట్లాడుతూ చిన్న చిత్రాలను చులకన భావంతో చూడకూడదని మంచి కథ కథనంతో వచ్చిన చిన్న చిత్రాలు భాక్స్ఆఫీస్ వద్ద పెద్ద హీరోల చిత్రాలను అదిగ మించాయని అన్నారు. తెలంగాణలో కవులు కళావారులకు కోదవ లేదని అందులో వరంగల్ జిల్లా కవులకు కళాకారులకు పుట్టినిల్లు అని మన వరంగల్ ప్రాంతానికి చెందిన గద్ద కుమార్ చలన చిత్ర రంగంలో ఉన్నత శిఖరాలు ఎక్కాలని అశించారు. తెలంగాణ యాస బాషతో నిర్మితం అవుతున్న ఈ చిత్రానికి బీమదేవరపల్లి మండల వాస్తవ్యులు లక్కిరెడ్డి తిరుపతి రెడ్డి, గద్ద కుమార్‌లు నిర్మాతలుగా ఉండడం అభినంద నీయమని అన్నారు. ఈ చిత్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులకు ప్రతభ కలిగిన నటులకు అవకాశం ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పర్పంచ్ గద్ద రాజమణి సమ్మయ్య, సహానిర్మాత మాచినేని శ్రీనివాసరావు, ప్రముఖ గాయని ముల్కనూర్ గ్రామస్థురాలు తేలు విజయ, నటుడు విజయ్ యాదవ్ తదితరులు నాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ఔన్నత్యానికి నిదర్శనం

## సామాన్య ప్రజానీకానికి తోడ్పాటు కలుగుతుంది

## దేశ అభివృద్ధి రక్షణకు చారిత్రాత్మికమైన బడ్జెట్

## వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు

**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 02:**
భారతీయ జనతా పార్టీ ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ఔన్నత్యానికి అసమానతలు రూపు మాపడానికి నిధర్శనం అని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ విడుదల చేసిన సంధర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఓ మహిళ అధ్యక్షతన నడుస్తున్న భారత దేశంలో మరో మహిళ దేశ భవిష్యత్తును తిరగరాసే బడ్జెట్ తయారు చేశారని అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఓ ప్రాంతానికో ఓ వర్గానికో ఓ రాష్ట్రానికో కాదని దేశ భవిష్యత్తును ఆదాయ వనరులను కాపాడడానికి రూపొందించిందని అన్నారు. విదేశీ దిగుమతులను తగ్గించి స్వదేశంలో వ్యాపార వాణిజ్యాలను నవదేశీ మార్కెట్‌ను పెంపొందిచడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. సామాన్యులు వాడే ఎలక్ట్రిక్ వాహనాలు, టివిలు, సెల్‌ఫోన్స్, కెమెరాల లాంటి వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అందుకు నిదర్శనం నిన్న లాభాల్లో ముడిసిన పెన్సెక్స్ మార్కెట్ విధానాన్నా చూస్తె అర్ధం అవుతుందని అన్నారు. ప్రతి పక్షాలు వామ పక్షాలు ఎప్పుడూ కేంద్ర ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని ప్రవేశ పెట్టినా వారు వేలెత్తి చూపెట్టడడం ఖండించడం తప్పా



మరొకటి తెలియదని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతి పక్షాలు వామ పక్షాలు ఏదోరకంగా ఆరోపనలు చేయక పోతే ప్రజలు మరిచి పోతారని ఉనికిని కోల్పోతామని హెద్దేవ చేశారు.

వరంగల్ వార్త

# 3 రోజుల పాటు నీటి సరఫరా బంద్



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
ధర్మసాగర్‌వద్ద 2100 ఎం.ఎం. డయా పైప్‌లైన్ పై కొనసాగనున్న బటర్ ప్లై వాల్వ్ ఏర్పాటు పనులు నిర్వహించనున్న క్రమంలో 6,7,8 తేదీల్లో 3 రోజులు బల్దియా పరిధిలోగల వడ్డేపల్లి కేయూసి దేశాయ్‌పేట, ఫిల్టర్‌బెడ్ ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపి వేయబడుతున్నందున నీటి సరఫరా ఉండదని తెలిపారు. వరంగల్ అండర్ రైల్వే జోన్ ప్రాంతాలలోనీటి సరఫరాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా యధావిధిగా కొనసాగుతుందని, నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని బల్దియా ఈఈ బీఎల్ శ్రీనివాస్ రావు ఓ ప్రకటనలో తెలిపారు.

# మామునూర్ ఎసిపిగా తాటికాయల కృపాకర్

**వరంగల్ క్రైం, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన బదిలీల్లో భాగంగా మామునూర్ నూతన ఎసిపిగా తాటికాయల కృపాకర్ నియిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాటికాయల కృపాకర్ గతంలో ఉమ్మడి జిల్లాలో విదులు నిర్వహించడమే కాకుండా ఉమ్మడి జిల్లా వాస్తవ్యుడుగా ఉమ్మడి జిల్లా ప్రజలకు సుపరిచితుడే. ఎసిపిగా బాద్యతలు చేపట్టిన అనంతరం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి రంగనాథ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి సారించాలని పెండింగ్ పిర్యాదులు లేకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా రానున్న ఎన్నికల దృష్ట్యా ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసు శాఖకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేల నడుచ కోవాలని అన్నారు. నగరంలో ప్రభుత్వ నిషేదిత గుట్కా తంబాకు డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పధార్ధాలు ప్రభరిల్ల కుండా కట్టుదిట్టమైన కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీషీటర్లు, భూకబ్జా దారుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పిర్యాదు వచ్చిన వెంటనే సమగ్రా ఇచారణ చేసి నిందితులపై కేసులు నమోదు చేసి భాదితులకు న్యాయం చేయాలని సూచించారు. సంబందిత పోలీస్ స్టేషన్ ఎస్‌ఎచ్‌వోలతో పాటు అదనపు కమీషనర్‌లతో ఎప్పటి కప్పుడు సమావేశాలు నిర్వహించి లా అండ్ ఆర్డర్ ట్రాఫిక్ క్రైం అన్ని విభాగాల్లో చర్చలు జరిపి నేర నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




# శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీనీ ఆహ్వానించిన అర్చక బృందం



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
మైసూర్ దత్త పీఠం అవధూత సద్గురువు పరమపూజ్యా శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానం స్వామీజీ వారిని గ్రేటర్ వరంగల్ శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస్ స్వామి గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకుడు వరయోగుల లక్ష్మణస్వామి అభివృద్ధి కమిటీ సభ్యులు చెమ్మల సాగర్‌తో కలిసి మైసూర్ దత్త పీఠానికి స్వయంగా స్వామి వారిని కలిసి అత్యంత ప్రాచీన ప్రసిద్ధి కలిగి స్వయంభుగా వెలిసిన గోవింద రాజ స్వామి దేవాలయంకు విచ్చేయవలసిందిగా అభ్యర్ధించడం జరిగింది. శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయ వంశపారంపర్య అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, లక్ష్మణ స్వామి, అభ్యర్ధనను మన్నించి వెంటనే శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారు స్పందింస్తూ రాబోయే రోజుల్లో వరంగల్‌కు విచ్చేసినపుడు తప్పక గోవిందరాజుల స్వామి దర్శనానికి తప్పక వస్తామని వారు తెలపడం జరిగిందన్నారు. అనంతరం శ్రీ గోవిందరాజుల స్వామి ఆలయ పూజారులను స్వామీజీ వారు ఘనంగా సత్కరించి ఫల పుష్పాలు అందించారు .

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సిపిఐ నిరసన



**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 02:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సిపిఐ నాయకులు కార్యకర్తలు నిరసన తెలిపారు. గురువారం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్ ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా అదరి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు కూలీలకు అనుకూలంగా ఉండే ఉపాదిహామి పథకం 30శాతం కోత విధించడం సామాన్య ప్రజానీకానికి నష్టమేనని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ధనిక వర్గానికి కార్పోరేట్ వర్గాలకు అనుకూలంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ పార్టీ తరుపున కేంద్ర పభుత్వపై బలమైన ఉధ్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాంచాల రమ, మాంచాల తిరుపతి, అదరి రమేశ్, కృష్ణారెడ్డి, రావుల తిరుపతి, శ్రీనివాస్, ఉమ, సవ్న, మమత, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు సెంటర్‌ను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 02:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని వర్ధన్నపేల ఎమ్మెల్యే అరూరి రమేశ్ పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురువారం మండలంలోని అనంతసాగర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో మండల ప్రజలకు అందరికి కంటి పరీక్షలు నిర్వహించాలని అవసరం ఉన్న వారికి అద్దాలు మందులు అందించాలని శిభిరానికి వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని సూచింయారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతపాక సునిత రాజు, జిడ్పిటిసి రేనుకుంట్ల సినీత ప్రసాద్, వైస్ ఎంపిపి బండా రత్నాకర్ రెడ్డి, స్థానికి పర్పంచ్ బండ అనిత జీవన్ రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన నగర కమీషనర్

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను గురువారం బల్దియా కమీషనర్ పి. ప్రావీణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ ఉప కమీషనర్ అనిస్ ఉర్ రషీద్, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.





# భాదిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్ధిక సహాయం

**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 02:**
హసన్‌పర్తి మండలం 1వ డివిజన్ ముచ్చర్ల గ్రామానికి చెందిన గుడికందుల సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా స్థానికి నాయకులతో సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్ గురువారం వారి కుటుంబాన్ని పరమార్శించారు. బిఆర్‌ఎస్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి ఆద్వర్యంలో 50కిలోల బియ్యం నిత్య అవసర వస్తువులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పూలెంట్ల శ్రీధర్ రెడ్డి, చిర్ర రాజేశ్, కన్నెబోయిన రాజు, సొసైటి డైరెక్టర్లు దామెర శ్యాం, బండ సాయి రెడ్డి, భైరి సధాకర్ రెడ్డి, తేలుకుంట్ల సతీష్ చారి, మట్టెడ అనిల్, మట్టెడ కరుణాకర్, వీసం శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా తెలంగాణ జనచైతన్య మేస్త్రీ సంఘం

## జిల్లా అధ్యక్షుడు గేదెల నారాయణ

**మామునూర్ ప్రబాతవార్త ఫిబ్రవరి 02:**
కార్మికులు ఏ సమస్య వచ్చినా ముందుండి వారికి పరిష్కారానికి మార్గాలను చూపించడానికి అండగా తెలంగాణ జనచైతన్య మేస్త్రీ సంఘం ఉంటుందని జిల్లా అధ్యక్షుడు గేదెల నారాయణ అన్నారు. అందులో భాగంగా తెలంగాణ జనచైతన్య మేస్త్రీ సంఘం సభ్యుడు మామిడి పెల్లి సదానందం తల్లి ఇటీవల గుండె పోటుతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి తోడుగా రెండు బియ్యం బ్యాగులు కొంత ఆర్ధికంగా సహాయ సహాకారాలు అందించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో గంగులోతు వెంకన్న, వేల్పుల కళ్యాన్, ఆకునూరి చంద్రమౌళి, పాలకుర్తి సంపత్, శ్రీశైలం, సారంగపాణి, నాగవెల్లి దేవయ్య, భైన వెంకన్న, గంధం రాజు, భూక్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు ఇచ్చిన హామీని నెరవేర్చండి సీఎం గారూ..

**- అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యేకు వినతి-దుర్భరంగా మారిన వీఆర్ఏల పరిస్థితి -జిల్లాజాక్ చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :** వీఆర్ఏల పేస్కేల్ జీవో విడుదల చేస్తానని గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించాలని కోరుతూ వీఆర్ఏల జనగామ జిల్లా జేఏసీ చైర్మన్ తాళ్లపల్లి జయరాజ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు వినతిపత్రం అందచేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ జయరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 29వందలమంది వీఆర్ఏలు ప్రత్యక్షంగా నియామకం కావడం జరిగిందని, వారసత్వంగా పనిచేస్తున్న వీఆర్ఏలు 19వేలమంది ఉన్నారని, మొత్తం 23వేలమంది ఉన్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రసాధనలో తాము పోరాటం చేయడం జరిగిందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు మొదలుకొని నేటిదళితబంధు పథకం అమలువరకు తమవంతు సేవలు చేస్తున్నామన్నారు. వీఆర్ఓల వ్యవస్థ రద్దయిన తరువాత వీఆర్ఏల సర్వీసు రూల్స్ రూపొందించకపోవడంతో తమను రెవెన్యూ శాఖలోని అన్నిపనులకు ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్ వీఆర్ఏలకు పేస్కేల్‌తోపాటు అర్హత కలిగిన వారికి పదోన్నతులు, 55సంవత్సరాలు దాటిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారని, కానీ ఇప్పటివరకు జీవో విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు.

**-జీవో విడుదల చేయని మంత్రి కేటీఆర్:**

తమ ఆవేదన అర్థంచేసుకన్న మంత్రి కేటీఆర్ మునుగోడు ఎన్నికలసమయంలో వీఆర్ఏల జాక్‌చైర్మన్‌లతో మాట్లాడి జీవో విడుదల చేస్తానని చెప్పడంతో సమ్మెను విరమించామన్నారు. మంత్రి హామీ ఇచ్చి వందరోజులు గడుస్తున్నా ఇంతవరకు జీవో విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో వీఆర్ఏల పేస్కేలు అమలు జీవో విడుదల ప్రస్తావించాలని కోరుతూ ఎమ్మెల్యే రాజయ్యకు వినతిపత్రం అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏల మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాము, యాదేశ్, రమ్య, అభి, నాగరాజు పాల్గొన్నారు.

# దూడల రక్షణకు కంచె ఏర్పాటు చేసుకోవాలి



**బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :** పశువులను బహిరంగ ప్రదేశాల్లో కట్టివేయడం ద్వారా హైనాలు దాడిచేస్తాయి కాబట్టి వాటి రక్షణకు కంచె ఏర్పాటు చేసుకోవాలని జనగామ జిల్లా అటవీశాఖ క్షేత్రాధికారి కొండల్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఆలింపూర్, గంగాపూర్ గ్రామాలను సందర్శించారు. ఈ గ్రామాల్లో వేల ఎకరాలలో గుట్టలు, పడావు భూములు ఉండడం వలన హైనాలు తరుచు దాడిచేయడం జరుగుతుందని నిర్ధారించడం జరిగిందని, పశువులను ఊరికి దూరంగా బహిరంగ ప్రదేశంలో కట్టివేయడం వలన హైనాకు దాడి చేయడానికి అవకాశం లభిస్తుందన్నారు. పాలుతాగే సంవత్సరం లేగదూడలను హైనాలు చంపే అవకాశం ఉన్నందున వాటికి సరైన రక్షణ కల్పించే విధంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, వీలైనంత వరకు పశువులను ఇండ్లవద్దనే కట్టేసుకోవాలన్నారు. హైన దాడివల్ల దూడలు చనిపోతే పశువుల డాక్టర్‌చే పోస్టుమార్టం నిర్వహించి వాటి విలువ, ఇతర ధ్రువీకరణ పత్రాలు సంబంధిత ఫారెస్ట్ అధికారికి అందించిన మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందచేయబడుతుందన్నారు. కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ ఎ.రమేష్, బీట్ ఆఫీసర్లు జె.ధర్మరాజ్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు మొండిచేయి



**పాలకుర్తి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :** కేంద్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు మొండిచేయి చూపిన బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని దయన్న దివ్యాంగుల సేవాసమితి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య అన్నారు. గురువారం వారు మండలకేంద్రంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వికలాంగులను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిగా విస్మరించారన్నారు. గత ఏడాదితో పోలీస్తే ఈ ఏడాది బడ్జెట్‌లో వికలాంగులకు కేటాయింపులు ఒక శాతం మాత్రమే పెరి గిందని, కేటాయించిన నిధుల్లో రూ.196కోట్లు వినియోగించలేదని ప్రస్తుత బడ్జెట్‌లో గత ఏడాదికంటే ఒకశాతం అదనంగా వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించారన్నారు. రానున్న రోజుల్లో దివ్యాంగులు బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని, దివ్యాంగులను విస్మరించిన ఏప్రభుత్వం మనుగడ సాగించలేదన్నారు. కార్యక్రమంలో మదినదకుంట్ల స్వామి, దిండిగాల వెంకన్న, నర్సయ్య, బిక్కుమధు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు తరగతులు బహిష్కరణ



**జఫర్‌గడ్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :** మండలంలో రెండోరోజు పండిత జేఏసీ జనగామ జిల్లానాయకులు ములుకోనవారి శంకర్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలోని తెలుగు, హిందీ, ఉర్దూ వ్యాయామ ఉపాధ్యాయులు 9,10 తరగతులను బహిష్కరణ చేయడం జరిగింది. 2017లో ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సీఎం రాష్ట్రపతి సాక్షిగా లక్షలాది జనముందు 10479భాషా పండితులు, పీఈటీల పోస్టులను పదిహేను రోజుల్లోగా అప్‌గ్రేడ్ చేసి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఐదుసంవత్సరాలు పూర్తయినా కూడా సీఎం పండితులకు ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయిందన్నారు. ప్రభుత్వం పండితుల పదోన్నతుల విషయంలో నిర్లక్ష్యం వహించినట్లయితే ఇకముందు జరగబోయే పదవ తరగతి వార్షిక మూల్యాంకనంలో కూడా పాల్గొనమని నిరసన వ్యక్తంచేస్తున్నారు. కార్యక్రమంలో మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ తిమ్మంపేట జడ్పీహెచ్‌ఎస్ తమ్మడపల్లి జి, జడ్పీహెచ్‌ఎస్ హిమ్మత్‌నగర్ తదితర పాఠశాలలోని తెలుగు హిందీ భాషా ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

# రాఘవపూర్‌లో బస్‌షెల్టర్ ప్రారంభం



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :** మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో గంగుల జయమ్మ చిన్న వెంకట రామ నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె జనగామ సూజాత అల్లుడు ఉపేందర్‌రెడ్డిలు రూ.1.50లక్షలు వెచ్చించి బస్‌షెల్టర్ నిర్మాణం చేశారు. ఈసందర్భంగా జనగామ బస్‌డిపో మేనేజర్ జ్యోత్స్న గురువారం బస్‌షెల్టర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా సుజాత దంపతులను శాలువాతో సన్మానించారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ బస్‌షెల్టర్‌ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని, డ్రైవర్లు బస్‌షెల్టర్ వద్ద బస్సును నిలుపుతూ గ్రామస్తులకు సహకరించాలని తెలిపారు. సుజాత దంపతులు మాట్లాడుతూ రోడ్డువిస్తరణలో భాగంగా బస్‌షెల్టర్ లేకపోవడంతో విద్యార్థులు, గ్రామస్తులు ఇబ్బందులు చూడలేక వారి సౌకర్యార్థం బస్‌షెల్టర్ నిర్మాణానికి పూనుకోవడం జరిగిందన్నారు. ఈవిధంగా తమవంతుగా పలుచోట్ల ఆరుబస్‌షెల్టర్లను ఏర్పాటుచేశామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, సీఈ ఆర్సీ సీబీఎస్ రెడ్డి.సర్పంచ్ కందుల శ్రీలత శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసాని మల్లయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

# ఆలయంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



**పాలకుర్తి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :** మహాశివరాత్రి జాతర ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభూ శ్రీచండిక సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మిగిలిన పనులను వేగవంతం చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. గురువారం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, అధికారులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ప్రజల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆలయం పైకి వెళ్లే ఘాట్‌రోడ్లను అభివృద్ధి పరిచి విస్తరించాలన్నారు. రోడ్ల డివైడర్లు, లైటింగ్ తదితర పనులు ఆలయ పరిసర ప్రాంతంలో సానిటేషన్, వాటర్‌సదుపాయం, విద్యుత్, గార్డెనింగ్ కళ్యాణమండపం అభివృద్ధి దగ్గర పనులు వెంటవెంటనే పూరినతచేయాలని అధికారులను ఆదేశించారు. 16వ తేదీన అమ్మవారి గుడి ప్రారంభోత్సవ కార్యక్రమం దానికి కావాల్సిన ఏర్పాట్లు, 18న స్వామివారి కళానయణం కోసం ప్రత్యేకంగా పాట్లు చేయాలని, వచ్చేభక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎస్‌ఎంటీ ప్రాంగణంలో పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తిచేయాలని ఇంజనీరింగ్ సంబంధిత శాఖల సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి,ఈవో రజనీకుమారి, డీపీ వసంత, ఆర్ అండ్ బి ఈ హుస్సేన్, ఆలయ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిలుపూర్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యా లయం నందు రాష్ట్ర ప్రభు త్వం వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేసిన రెండవ విడత కంటివెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కంటివెలుగు శిబిరాలలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని ఎమ్మెల్యే సందర్శించి కంటి పరీక్షలకోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో స్థానిక అరూరి ప్రణీత అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలోగుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఎంపీపీ సరిత బాలరాజ్, ఉపసర్పంచ్ ఆమచం రవి, గ్రామశాఖ అధ్యక్షులు చిట్యాల దయాకర్, రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# గుడివంశీధర్ రెడ్డి ఔదార్యం..

**-ప్రమాదంలో గాయపడిన బాధితురాలుకు 50వేల ఆర్థికసాయం**



**లింగాలఘణపురం, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :** లింగాలఘణపురం మండలం కుందారం గ్రామానికిచెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అంతగల్ల రాంచందర్ సతీమణి శశికళ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ప్రస్తుతం హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి వారిని ఆస్పత్రిలో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా వారికి రూ.50వేలను ఆర్థికసాయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్క్బ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, సీనియర్ నాయకులు బోయిని రాజు, నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

**-భూపాలపల్లి డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి**

మహదేవపూర్(కాటారం), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యాక్రమంలో భాగంగా గురువారం మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్, ఎలికేశ్వరం గ్రామ సర్పంచ్‌లు పద్మ-రవీందర్, ఇమ్మడిశెట్టి మల్లక్కల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీ ప్రజా రవాణాలో 90సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నట్లు వారు వెల్లడించారు. భూపాలపల్లి,అ ంబట్‌పల్లి, ముకునూర్ రూట్‌లలో నడిచే బస్సుకు కిలోమీటర్‌కు రూ.50 ఖర్చు వస్తుందని అన్నారు. ఆర్టీసీకి కిలోమీటర్‌కు రూ.30 ఆదాయం మాత్రమే వస్తుందని, ఐనా కూడా గ్రామాల విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం బస్సు నడుస్తుందని అన్నారు. ప్రజలు ప్రయివేటు వాహనాలు ఎక్కకుండా టిఎస్ ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం చేయాలన్నారు. ఆర్టీసీ అందించే దివ్యాంగులు, విద్యార్థులు బస్ పాస్‌లను గూర్చి వివరించారు. ఎలాంటి



అడ్వాన్స్ లేకుండా అతి తక్కువ ధరకు వివాహ శుభకార్యాల కొరకు బస్సులు బుక్ చేసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు వార్డు సభ్యులు అరిగెల లక్ష్మీ, చిటికేసి కిషన్ రావు, గ్రామస్తులు లోహిత్, మల్లారెడ్డి, బాపురెడ్డి, విద్యాసాగర్, టిఎస్ ఆర్టీసీ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి, డిపో సిఆర్‌సి వెల్పుల చంద్రమౌళి, బొమ్మాపూర్, ఎలికేశ్వరం గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణానికి చేత ఒలిచిన కోటి తలంబ్రాల సేవలో మహిళలు

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి శ్రీమానవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి చేత ఒలిచిన కోటి తలంబ్రాలను స్వామి వారికి భక్తి శ్రద్ధలతో సమర్పిస్తున్నారు. భక్తి యజ్ఞంలో భాగంగా కాటారంకు చెందిన మహిళల చేతితో వడ్లను నొలిచి రాములోరి తలంబ్రాల సేవలో పాల్గొనడం అభినందనీయమన్నారు. భక్తి ఎక్కడుంటే భగవంతుడు అక్కడే అన్న నానుడినే నిజం చేస్తూ సేవలోనే భగవన్ దర్శనాన్ని పొందుతూ నలుగురికి స్ఫూర్తిదాయకమైన



ఆధ్యాత్మిక మార్గాన్ని దిశా నిర్దేశం చేస్తూ ధార్మిక సేవ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. నిరంతరం దేవునికి ఆనందకరమైన సేవలు చేసేవారే నిజమైన భక్తులని అనడానికి నిదర్శనంగా వీరిని చెప్పుకోవచ్చు. కాగా కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం వేదికగా గురువారం అనంతుల అరుణాదేవి, పడకంటి అంజలి, భీమారపు పద్మ, గండూరి పద్మ, కలికోట కల్పన, దారం జ్యోతి, మేకల శ్యామల, రామగిరి శ్రీదేవిలు పాల్గొన్నారు. లోక కళ్యాణార్థమై జరిగే భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణానికి మేము సైతం అంటూ శ్రేయోమార్గంగా చేసే వీరి సేవకు స్వామి వారి అనుగ్రహం కలగాలని ఆలయ పురోహితులు గండూరి భానుప్రసాద్ శర్మ దీవిస్తూ తెలిపారు.

# ఉపాధి హామీపై సమీక్షా సమావేశం

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి డి.పురుషోత్తం ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు నేటి నుండి ప్రతి గ్రామంలో 40మంది కూలీలు తగ్గకుండా పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కావున ప్రతి గ్రామంలో



ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో తిరిగి కూలీలు వచ్చేలా చూడాలని చెప్పారు. ఈసమావేశంలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, ఏపిఓ ఎన్.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఆధ్వర్యంలో ప్రజా చైతన్య పోస్టర్ ఆవిష్కరణ

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రం లోని బిజెపి కార్యాల యంలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వ ర్యంలో మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించుకున్నారు. సమా వేశంలో మండలంలోని సమస్యలపై చర్చించి తీర్మాణం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మహదేవపూర్ మండలం అన్నారం ఉట్లపల్లి పోచమ్మ సాక్షిగా ఈనెల 5నుండి చేపట్టనున్న ప్రజా చైతన్య యాత్ర గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ఇంచార్జ్ బండం వసంత రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి గ్రామానికి చెందిన శ్రీరాముల సమ్మక్క ఇటీవల మరణించింది. కాగా గురువారం సమ్మక్క దశదిన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, కాటారం ఎంపిటీసీ-2 తోట జనార్ధన్ పాల్గొని పరామర్శించారు. మృతురాలి ఆత్మశాంతి చేకూరేలా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం రూ.1500లు, 25కిలోల బియ్యంను ఆర్థిక సాయంగా అందజేశారు. వారితో పాటు వెంకటస్వామి, మహేందర్ తదితరులు ఉన్నారు.

## బాధిత పాత్రికేయునికి పరామర్శ

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



అడవి పంది దాడిలో గాయపడిన పాత్రికేయుడు మెండ మల్లేష్‌ను గురువారం బిఎస్‌పి మంథని నియోజకవర్గ అధ్యక్షులు రామిళ్ల రాకేష్ పరామర్శించారు. మండలంలోని మర్రిపెల్లి గ్రామానికి చెందిన పాత్రికేయుడు మెండ మల్లేష్ అడవి పంది దాడిలో గాయ పడడంతో పరామర్శించి ఆరోగ్యస్థితిగతులను తెలుసుకున్నట్లు వెల్లడించారు. ఈపరామర్శలో రాకేష్‌తో పాటు బిఎస్‌పి కాటారం మండల అధ్యక్షుడు బొద్దు రాజబాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్, కాటారం మండల అధ్యక్షుడు రవీందర్ తదితరులు ఉన్నారు.

## గద్దెకు చేరుకున్న సమ్మక్క సారలమ్మలు

నల్లబెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

వన దేవతలైన సమ్మక్క సారలమ్మలు గురువారం సాయంత్రం గద్దెకు చేరుకున్నారు. వీరికి మద్దిమేడారం జాతర చైర్మన్ చిట్యాల సీతారాంరెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతరలో భాగంగా ఈ ఏడు మినీ మేడారం జాతర కొనసాగుతుంది. ఇందులో భాగంగా వనం నుండి జనంలో, గద్దెపైకి చేరిన సమ్మక్క సారలమ్మలకు జాతర పూజారి దంపతులు దురిశెట్టి సమ్మయ్య, సమ్మక్కలు ప్రత్యేక పూజలు నిర్వహించి చైర్మన్ దంపతులు అందించిన పట్టువస్త్రాలను అమ్మవార్లకు అలంకరించారు. అంతకు ముందు మండిమెలిగే కార్యక్రమం చేపట్టి పగిడిద్ద రాజు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం నుండి శుక్రవారం సాయంత్రం వరకు మొక్కుల సమర్పణ కార్యక్రమం జరుగుతుందని తదనంతరం అమ్మవార్లు వన ప్రవేశం చేయడంతో జాతర ముగుస్తుందని చైర్మన్ సీతారాంరెడ్డి, పూజారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమీప గ్రామాల భక్తులు, వివిధ పార్టీల నాయకులు, నాగరాజుపల్లి, మామిండ్లవీరయ్యపల్లి, గ్రామస్తులు, జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## సౌత్ ఇండియా సైన్స్ ఫేయిర్‌లో ప్రతిభ చాటిన ఆదర్శ విద్యార్థి

**-ఇస్రో ఆధ్వర్యంలో విద్యార్థి యశ్వంత్‌కు ప్రత్యేక అవార్డు**

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



సౌత్ ఇండియా స్థాయి సైన్స్ ఫేయిర్‌లో లై-ఫై టెక్నాలజీతో మండల కేంద్రం లోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థి ప్రతిభ చాటి ఇస్రో ద్వారా ప్రత్యేక అవార్డు పొందాడు. జనవరి 27నుండి 31వరకు కేరళ రాష్ట్రంలోని త్రిశూర్‌లో జరిగిన సౌత్ ఇండియా సైన్స్ ఫేయిర్‌లో యశ్వంత్‌కు తన సత్తా చాటాడు. అడ్వాన్స్‌మెంట్ ఇన్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలో లై-ఫై టెక్నాలజీతో రూపొందించిన ప్రదర్శనతో ఆకట్టుకొని ఇండియా స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్(ఇస్రో) ద్వారా ప్రత్యేక అవార్డు పొందాడు. ఈసందర్భంగా సౌత్ ఇండియా సైన్స్ ఫేయిర్‌లో అత్యంత ప్రతిభ చాటిన వ్యంత్‌కు కేరళ విద్యా, కార్మిక శాక మంత్రి జీవనన కుట్టి, సర్వే భూరికార్డుల శాఖ మంత్రి రాజన్, విద్యాశాఖ డైరెక్టర్ జీవన్ బాబులు అభినందించి మెమొంటో, ప్రశంస పత్రంతో పాటు నగదు ప్రోత్సాహన్ని అందజేశారు. సౌత్ ఇండియా సైన్స్ ఫేయిర్‌లో సత్తా చాటిన విద్యార్థి యశ్వంత్, గైడ్ టీచర్ బిఎ రావును డిఈఓ రామ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఎంఈఓ దేవా నాయక్, ఆదర్శ హైస్కూల్ ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ఆదర్శ హైస్కూల్ కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత అభినందించారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళాల వెల్లువ

**-వెల్లడించిన ఆలయ పునర్నిర్మాణ కమిటీ**

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ స్వామి ఆలయ పుర్నిర్మాణంలో భాగంగా గురువారం గారెపల్లికి చెందిన సంజీవని మెడికల్ దుకాణం నిర్వాహకులు మొగిలి స్వప్న-సమ్మయ్య యాదవ్ దంపతులు రూ.20,116లను విరాళంగా అందజేశారు. అదేవిధంగా గారెపల్లికి చెందిన కొట్టె కమలక్క-లచ్చయ్య దంపతులు రూ.20,116లను విరాళంగా అంద జేసినట్లు ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో కొట్టె శ్రీహరి, జక్కు మొగిలి, కొట్టె శంకరయ్య, గోనె శ్రీనివాస్, పసుల రాంచంద్రం, కొట్టె రాజమౌళి, పసుల శంకర్, గౌరోజు చిన్న రామన్న, కొట్టె జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చిర్ర రాజేందర్ కొన్ని రోజుల క్రితం నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుచున్నాడు. కాగా సహాయం కోసం రాగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో సంబంధిత వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందజేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి సూచించినట్లు తెలిపారు. అదేవిధంగా వారికి ఆర్థిక సహాయం అందజేశారు. వారివెంట బిఆర్ఎస్ కాటారం మండల నాయకులు చీర్ల బాపు రెడ్డి, దోలి అర్జయ్య, అజ్మీరా వేణు పాల్గొన్నారు.

# పల్లె సీమల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం



**చిట్యాల, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలను సహకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె సీమల ప్రగతి కోసం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని వరికోలుపల్లి, నైన్‌పాక, జడల్ పేట, గోపాలపురం, చల్లగరిగ, జూకల్, ఏలేటి రామయ్యపల్లి, చింతకుంట రామయ్యపల్లి, చింతకుంట రామయ్యపల్లి, కైలాపూర్, గ్రామాలలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.70లక్షల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. నైన్‌పాక, ఎలేటి రామయ్యపల్లి, కైలాపూర్ గ్రామాలలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. 1.70 కోట్ల నిదులతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణాలకు ఆయన లాంచనంగా సిసి రోడ్ల నిర్మాణాలకు ఆయన లాంఛనంగా శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామ సర్పంచుల అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామ స్వరాజ్య స్థాపన కోసం ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రతి గ్రామానికి పల్లె ప్రకృతి వనం, క్రీడ మైదానం, స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. మన ఊరు..మన బడి కార్యక్రమంలో పాఠశాలలకు అదనపు తరగతి గదిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం సీఎం కేసిఆర్ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రణాళిక బద్ధంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో బిఆర్ఎస్ జాతీయ పార్టీగా అవతరించి విప్లవాత్మక తీసుకురావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి కేంద్ర ప్రభుత్వం అక్కసుతో రాష్ట్రానికి వచ్చే నిధుల్లో కోత విధించిందని ఆరోపించారు. సంక్షేమ పథకాల అమలు కోసం, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపిపి దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటిసి గొర్రె సాగర్, మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ గణపతి కో ఆప్షన్ సభ్యుడు రాజ్‌మహ్మద్, ఎంపిడివో రామయ్య, తాశీల్దార్, సమ్మయ్య, పంచాయితీ రాజ్ ఏఈ రవికుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామిడీ రత్నాకర్‌రెడ్డి, సర్పంచులు సాంబమూర్తి, తోట్ల లక్ష్మి ఐలయ్య, రజిత శ్రీనివాస్, కర్రె మంజుల అశోక్ రెడ్డి, పుట్టపాక మహేందర్, నారాయణరావు, చింతల శ్వేత సుమన్ ఎలేటి సరోజన ముకిరాల మదు వంశీకృష్ణ ఎంపిటిసిలు జంబుల తిరుపతి కటుకూరి పద్మ నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శులు రాజేందర్, రవీందర్ రావు, సంపత్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం చల్లగరిగ ముచినిపర్తి, చింతకుంటరామయపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో

# దళితులకు ద్రోహం చేసిన కేంద్ర బడ్జెట్



**భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**

సంక్షేమ పథకాలను ఎత్తివేసి ఉపాధి నిధులను తగ్గించి దళితులకు కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్‌లో ద్రోహం చేసిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్ ఆరోపించారు. పట్టణంలోని శ్రామిక భవనంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం ఇసునం మహేందర్ అధ్యక్షతన నిర్వహించగా దేవేందర్ మాట్లాడారు. దేశంలో దళితులు 20 శాతం ఉండగా బీజేపీ సర్కార్ కేవలం 16 శాతం నిధులను కేటాయించిందని, అంతే కాకుండా కేటాయించిన నిధులను సైతం సక్రమంగా ఖర్చు చేయటం లేదని అన్నారు. బడ్జెట్ పత్రాలలో దళితుల కోసం అంకెలను పెంచుతున్నారని, ఆచరణలో మాత్రం నిధుల కేటాయింపు జరపటం లేదన్నారు. 2014 నుండి దళితులపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నా పట్టించుకోవటం లేదని, బడ్జెట్‌లో సైతం ఆర్థిక అణచివేతకు గురవుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కళ్లపల్లి శంకర్, ఆత్మూరి శ్రీధర్, సుమన్, రాజన్న, సారయ్య, మల్లేష్, సంపత్, రాజశేఖర్, రమేష్, మొగిలి పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టుల ధర్నా




**భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు కేటాయించిన ప్లాట్లను జిల్లా కలెక్టర్ రద్దు చేయటం పట్ల జర్నలిస్టులు గురువారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. భూపాలపల్లి పట్టణంలోని 100 పడకల ఆసుపత్రి సమీపంలో జర్నలిస్టులు నిరాహారదీక్షను చేపట్టగా పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. జర్నలిస్టులు చేపట్టిన నిరాహారదీక్షలకు కాంగ్రేస్ పార్టీ భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తీరెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య, హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు రియాజ్ ఆహ్మద్‌లు నిరాహారదీక్షల శిభిరంను సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి మండలంగా కొనసాగిన సమయంలో 2013లో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అప్పటి తహసీల్దార్ కేటాయించటం జరిగిందని వెల్లడించారు. ఇందుకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి జర్నలిస్టుల స్థలాల కోసం అనుమతి ఇవ్వటం జరిగిందని అన్నారు. కాగా జిల్లా ఏర్పాటు అనంతరం కలెక్టర్ కార్యాలయం నిర్మాణం చేపట్టగా ఇతర నిర్మాణాల కోసం జర్నలిస్టుల పట్టాలను కలెక్టర్ రద్దు చేయటం జరిగిందని, నిభందనల ప్రకారం జర్నలిస్టులకు పట్టాలు ఇవ్వగా తిరిగి కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో జర్నలిస్టులు చేపట్టే నిరసన ఆందోళన కార్యక్రమాలకు మద్దతుగా ఉంటామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# భక్తి పరవశ్యంతో నిండిపోయిన టేకుమట్ల

**టేకుమట్ల, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**



గ్రామం పసిడి పంటలతో విరసిల్లాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఇందుకోసం దేవతల కృప ఉండాలని ఆకాంక్షిస్తూ టేకుమట్ల మండల కేంద్రంలో గ్రామస్తులంతా ఐకమత్యంతో బొడ్రాయి ప్రతిష్టాపనకు ఉపక్రమించారు. గత రెండు రోజులుగా గ్రామం అంత భక్తిశ్రద్ధలతో తూలతూగుతుంది. వేద పండితుల మం త్రోచ్చారణతో గ్రామం మారిమమోగుతుంది. రెండవ రోజైన గురువారం కుంకుమార్చన పూజాలు ఘనంగా నిర్వహించారు. వేలాది మంది మహిళలు కుంకుమార్చన పూజాల్లో పాల్గొని తరించారు. వేద పండితులు మంత్రోచ్చారణలతో హోమాలు, కుంకుమార్చన పూజాలు నిర్వహించారు. సర్పంచ్ పొలాల సరోత్తంరెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన శుక్రవారం నిర్వహించబడుతుందని పండితులు తెలిపారు. బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి వేరువేరుగా హాజరై ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు దేవతలు తమ అనుగ్రహాన్ని కురిపించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఆది సునీత రఘు టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బి.ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, తుమ్మెటి సుజాత సురేందర్ రెడ్డి, రెడ్డి సుమలత తిరుపతి రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి పరిరక్షణ...కార్మిక పోరాటాలకు బీజేపి మద్దతు

## సింగరేణికి బడ్జెట్‌లో 1650 కోట్లు కేటాయింపు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**



సింగరేణి పరిరక్షణ, కార్మిక వర్గ పోరాటానికి బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా అద్యక్షుడు కన్నం యుగేందర్‌తో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వలన కేసిఆర్ ప్రభుత్వం తీరుతో సింగరేణి మనుగడకు ముప్పు వాటిల్లుతుందని, పరిరక్షణ కోసం కార్మిక లోకం ముందుకు రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు బొగ్గు, విద్యుత్ బకాయిలు సుమారుగా రూ 25వేల కోట్లను చెల్లించాల్సి ఉందని, సింగరేణికి వడ్డీ రూపంలో సంవత్సరానికి 3వేల 500 కోట్ల చెల్లిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా 45 గనులు తెరచే అవకాశం ఉందని, లేదా బొగ్గు బ్లాకులను వేలంలో ద్వారా పొందవచ్చని అన్నారు. బొగ్గు బ్లాకుల కేటాయింపు వంటి ముఖ్యమైన అంశాల్లో రాజకీయాలు చేయవద్దని, సింగరేణిలో బీఎంఎస్‌తో పాటు ఇతర సంఘాలు సైతం హెచ్చరిస్తున్నాయని వెల్లడించారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం 35 రోజుల పాటు సకల జనుల సమ్మె చేసి అనేక పోరాట కార్యక్రమాలను చేపట్టిన ఘనత సింగరేణి కార్మికులకు చెందుతుందని అన్నారు. నూతన బొగ్గు గనులు రాకుండా బిఆర్ఎస్ అడ్డుకుంటుందని, తాడిచర్ల ఎవరి బినామి అని ప్రశ్నించారు. కోయగూడెంలో వేసిన టెండర్ బినామి లిక్కర్ స్కామ్ అరవింద చరత్ చంద్ర ఎవరి బినామినో తేల్చాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో అలవెన్స్‌లపై ఐటి మాఫీ చేస్తుండగా సింగరేణి కార్మికులకు ఎందుకు చేయటం లేదని, కోలిండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు రూ. 935 చెల్లిస్తుండగా సింగరేణిలో ఎందుకు చెల్లించటం లేదని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు రూ. 435 చెల్లిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని మోది ప్రభుత్వం సింగరేణి విస్తరణ, అభివృద్ధి కోసం బడ్జెట్‌లో 1650 కోట్లు కేటాయించటం జరిగిందని, ఉద్యోగులకు ఆదాయపు పన్ను నుండి 7 లక్షల వరకు ఊరట కల్పించారని కీర్తిరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎరుకల గణపతి, దొంగల రాజేందర్, సామల మదుసూదన్‌రెడ్డి,రాంరెడ్డి, మాచర్ల రాజు, రామక్రిష్ణపాల్గొన్నారు.

# భూములు పంచే వరకు పోరాటం ఆగదు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**



పేద ప్రజలకు భూములు పంచే వరకు పోరాటం కొనసాగిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెల్లడించారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ కేటికే 6 ఇంక్లయిన్ సమీపంలోని సర్వే నెంబర్ 280లోని ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసె వాసుల పోరాటంకు తమ మద్దతు ఉంటుందని, వారికి జీవో నెంబర్ 58 ప్రకారం పట్టాలు ఇచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క పేదవాడికి డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అసెంబ్లీలో జీవో నెంబర్ 58 ప్రకారం పేదలకు భూములను ఇచ్చి ఐదు లక్షల రూపాయలను ఇంటి నిర్మాణం కోసం అందజేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు అమలు చేయటం లేదని విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లలో పలు ప్రాంతాల్లో సీపీఐ ఆధ్వర్యంలో పేదల కోసం భూ పోరాటాలు చేపట్టామని, వారందరికి పట్టాలు ఇచ్చే వరకు ఉద్యమంను కొనసాగిస్తామని రాజ్‌కుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు కొరిమి సుగుణ, క్యాతరాజు సతీష్, సొతుకు ప్రవీణ్, కుడుదుల వెంకటేష్, వేమలు శ్రీకాంత్, నేరేల్ల జోసఫ్, రాజు, మహేందర్, పృధ్వీ, మాతంగి రాంచందర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర విభజన హామీ అములుకై నయాపైస కేటాయించని కేంద్ర బడ్జెట్




**కురవి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా తెలంగాణ రాష్ట్రాన్ని నిరాశపరిచిందని రాష్ట్ర విభజన హామీ అములుకై నయాపైస కేటాయించలేదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దేవస్థాన సెంటర్‌లో సిపిఐ నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారము, ఎరువులు, వంటగ్యాస్‌పై 28 శాతం సబ్సిడీ తగ్గించి ఉపాధి హామీ, పిఎం కిసాన్, ఫసల్ భీమా యోజన నిధులలో కోత విధించడం, నిరుద్యోగులకు ఎలాంటి హామీలు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి కర్లం రాజన్న, తురక రమేష్, బుర్ర సమ్మయ్య, దొంతు రామయ్య, ఉప్పలయ్య, నల్లు సురేందర్ రెడ్డి, సత్యం, నాగేశ్వరరావు, సైదులు, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

**ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో**

కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పారిశ్రామిక రంగానికి, కార్పోరేట్ రంగానికి పెద్ద పీట వేసి దివ్యాంగులను విస్మరించారని దుయ్యబట్టారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరమ్మ, మల్లికార్జున్, సీతారామయ్య, ఉమేష్, మహేష్, ఉప్పలయ్య, వీరన్న, వెంకటరత్నం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కంటివెలుగు కార్యక్రమం



**మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** గత కొన్ని రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం అన్ని మండలాలలోని ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా గురువారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యాధికారి సుధీర్ నాయక్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**అమనగల్‌లో**

మండలంలోని అమనగల్ గ్రామంలో ప్రాథమిక వైద్యారోగ్య ఉపకేంద్రంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించిన కొంతమందికి కంటి అద్దాలను మండల వైస్ ఎంపీపీ యల్ది మల్లయ్య గౌడ్, సర్పంచ్ పూజారి మంగమ్మలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి హరిప్రసాద్, పంచాయితీ అధికారి ఉపేందర్, సూపర్వైజర్ నాగబ్రహ్మచారి, ఏఎన్ఎంలు లత, విజయ, శిరీష, ఆశాకార్యకర్తలు ఉపేంద్ర, యాకమ్మ, శారద, గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు అధిక నిధులు కేటాయించాలి



**మరిపెడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు అధిక నిధులు కేటాయించాలని విద్యారంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్దబోయిన వీరబాబు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడంతో పాఠశాలలన్నీ అరకొర వసతులతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందని ద్రాక్షల మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి. రమణ, ఉపాధ్యాయులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లయ్యనాయక్‌కు ఎయిర్‌పోర్ట్‌లో ఘనస్వాగతం



**ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్**

కన్యాకుమారినుండి కాశ్మీర్‌వరకు రాహుల్ చేపట్టిన పాదయాత్రలో తెలంగాణకు చెందిన మానుకోట బిడ్డ ఏఐసిసి ఆదివాసీ కాంగ్రెస్ జాతీయవైస్ చెర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ కూడా రాహుల్‌గాంధీతోనే పూర్తిగా పాద యాత్రలో నడిచి కాశ్మీర్‌లో జరిగిన ముగింపు సభతర్వాత తన స్వరాష్ట్రంకు గురువారం తిరిగి వచ్చిన బెల్లయ్యనాయక్‌కు కార్యకర్తలు నాయకులు ఘనంగా స్వాగంత పలికారు. 4081 కిలోమీటర్లు పాదయాత్రపూర్తిచేసుకుని వచ్చిన బెల్లయ్యను మహబూబాబాద్ జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున శంషాబాద్ ఎయిపోర్ట్ వద్ద ఘనంగా స్వాగతం చెప్పి శాలువాలతో పూలదండలతో స్వాగతం పలికారు. బెల్లయ్యనాయక్‌కు స్వాగంత చెప్పిన వారిలో టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ వెంకటనాయక్ నెల్లికుదురు మండల మాజీ జడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, ఎంపిటిసీల ఫోరం రాష్ట్రప్రదాన కార్యదర్శి పెరుమాళ్ల గుట్టయ్య, మహబూబాబాద్ మండల మాజీజడ్‌పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, వెన్నమల్ల వెంకటస్వామి, లింగాలవీరభద్రంగౌడ్, గాడిపెల్లి వెంకన్న, తిప్పర్తిశ్రీదర్, పుణ్యపుర్తి ఐలయ్య, గుగులోత్ నరేష్, కొత్త యుగేందర్‌లు స్వాగతం చెప్పినవారిలో ఉన్నారు.

# అధికారులు అలసత్వం వీడాలి

**- ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్**



**మరిపెడ, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** అధికారులు అలసత్వం వీడి ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో మండలంలోని 42 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా చెక్కులను అందచేశారు. అనంతరం ఎంపిపి గుగులోతు అరుణ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాలతో పాటు గిరిజన తండాలలో త్రాగునీటి ఎద్దడి రాకుండా చూసి ఎక్కడైన పైపులైన్ల మరమ్మతులు ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## కార్మికులకు సైకిల్ మోటార్లు పంపిణీ ఎప్పుడో?

**- ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి**




**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సైకిల్ మోటార్లు పంపిణీ చేస్తామని రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటికవరకు అమలు చేయలేదని భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో కార్మిక సంఘ ప్రథమ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందల కోట్ల సంక్షేమ నిధి ప్రభుత్వాల వద్ద ఉన్నప్పటికీ భవన కార్మికుల సంక్షేమం కోసం నిధులు మంజూరు చేయటం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాయకుండా అమలు చేయాలని డిమాండు చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కట్కూరి సాంబయ్య, ఉపాధ్యక్షులుగా నేరెళ్ల బలరాం, అన్నారపు వినోద్, ప్రధాన కార్యదర్శి జల్లా మురళి, సహాయ కార్యదర్శిగా ఎండి. మౌలానా, రామగిరి నాగరాజు, కోశాధికారిగా సంగం వెంకన్నతో పాటు 13 మంది సభ్యులను ఎన్నుకున్నామన్నారు.

## చర్చలు విఫలం



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** జిల్లాలో ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న హైర్ బస్సు డ్రైవర్ల సమ్మె రెండోరోజుకు చేరిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో డిపో కార్యాలయంలో డ్రైవర్లకు, యజమానులకు మధ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సు డ్రైవర్లకు పెరుగుతున్న ధరలకనుగుణంగా తమ జీతాలు పెంచాలని సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో భాగంగా డ్రైవర్లకు, యజమానులకు చర్చలు జరిగాయని ఆ చర్చలు విఫలమైనందున తమ డిమాండ్లకు ఒప్పుకోకపోతే సమ్మె విరమించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, డ్రైవర్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చందు, శ్రావణ్, రవీందర్, వెంకటేష్, మహేందర్, శ్రీశైలం, ఐలయ్య, యజమానులు సైదులు, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, సతీష్ రెడ్డి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి చెక్కు అందచేత

**- ఎస్పీ శరత్‌చంద్ర పవార్**



**మహబూబాబాద్, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** గత కొన్ని నెలల క్రితం జిల్లాలోని మరిపెడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న భిక్షపతి రోడ్డు ప్రమాదంలో మరణించగా గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శరత్‌చంద్ర పవార్ ప్రభుత్వం ద్వారా మంజూరైన భద్రత చెక్కును ఆయన భార్య అయిన నర్సమ్మకు అందచేశారు.

# గురువులు గుర్తుకొస్తున్నారు..!

## చదువుకు పేదిరికం అడ్డుకావద్దనేది సిఎం లక్ష్యం

### - మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త




నేను చిన్నతనంలో ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని, కానీ అప్పుడు నేటి ప్రభుత్వం విద్యార్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలు లేవని, నాడు నాకు ఓనమాలు దిద్దించిన గురువులు గుర్తుకున్నారని, చదువుకు పేదిరికం అడ్డు కావద్దనేది ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతి విద్యార్ధిపై రూ.1.20 ఖర్చుచేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపిపిఎస్ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో రూ. 16లక్షల 59 వేలతో చేపట్టిన అభివృద్ధి పనులను, పాఠశాలలో విద్యార్ధులకు కల్పించిన ప్రత్యేక వసతులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... ముఖ్య మంత్రి కేసిఅర్ పాలనలో ప్ర భుత్వ పాఠ శాలలు కార్పోరేట్ పాఠశా లలకు దీటుగా రూపు దిదు కుంటున్నాయని, దీనితో పేద, మద్యతరగతి ప్రజల పిల్లలు కార్పోరేట్ విద్యను పొందుతున్నారన్నారు. ఉపాద్యాయులు వృత్తిలో అంకిత భావంతో పనిచేసి, విద్యార్ధులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ముఖ్యమంత్రి అశీస్సులతో మానుకోట జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను ప్రారం బించుకున్నామని, వచ్చే విద్యాసంవత్సరం నాట ికి జిల్లాలో రెసిడిన్షియల్‌తో కూడన ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ప్రారం భించుకోను న్నామ న్నారు. అనంతరం మండలంలోని వివిద గ్రామాలకు చెందిన 19మంది కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ చెక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, డిఈఓ రామరావు, మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, తహశీల్దార్ యెగేశ్వర్‌రావు, ఎంపిడిఓ శేషాద్రీ, ఎంఈఓ గుగులోతు రాము, ఈఈ జ్ఞానేశ్వర్‌రావు, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, పిఏసిఎస్ ఛైరెన్లు కాసం లక్ష్మారెడ్డి, గుండా వెంకన్న, పొనుగోటి దేవం దర్‌రావు, రైతు బంధు జిల్లా మండల కో ఆర్డీనేటర్లు భూక్య బాలాజీ, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, తొర్రూరు ఏఎంసీ వైస్ ఛైర్మెన్ కసరబోయిన విజయ్‌యాదవ్, బిఅర్‌ఎస్ మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, ఎంపిటీసి, సర్పంచ్‌ల పోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, బీముడు, వివిద గ్రామాల సర్పంచ్‌లు చింతకుంట్ల యాకయ్య, కొమ్ము అనీల్, బిక్కు నాయక్, ఉబ్బని అనీల్, నల్లాని నవీన్ రావు, జయమాన్‌సింగ్, లక్ష్మిజనార్ధన్‌రెడ్డి, స్థానిక ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, స్థానిక ఉప సర్పంచ్ గుండ్లపెల్లి యాకయ్య, నాయకులు యాసం రమేష్, రామచంద్రు, మంద అశోక్, భూండ్ల శ్రీనువాస్, దండంపెల్లి సైదులు, ఆదిరెడ్డిలతోపాటు పాఠశాల ఎచ్‌ఎం ఇంద్ర సేనా రెడ్డి, పాఠశాల ఛైర్మెన్ మౌనేం దర్, అద్యా పకులు బొమ్మరాతి సాయిలు, లక్ష్మన్, శ్రావణి తోపాటు పలువురు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త



## పురుగుమందు తాగి యువకుడుఆత్మహాత్య

నర్సింహులపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



పురుగుమందు తాగి యువకుడు ఆత్మహాత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై మంగిలాల్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...మండలంలోని గొల్‌బొడ్కా తండాకు చెందిన బాదావత్ బాలాజీ (30) మద్యానికి బానిసై జీవితంపై విరక్తిచెందిన పురుగుల మందుతాగి ఆత్మ హాత్యకు పాల్పడటంతో హుటాహుటినా అస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని బార్య అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తీవ్రంగా గాయపడిన వ్యక్తి మృతి

రఘునాథపల్లి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :



టాటాఏసీ వాహనం బుధవారం రాత్రి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టగా యాపలగడ్డ గ్రామానికిచెందిన వాంకుడోతు శ్రీనివాస్(40) తలకు తీవ్రగాయాలపాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగారు. శ్రీనివాస్ చికిత్స పొందుతూ మృతిచెందాడు. శ్రీనివాస్ మృతిపట్ల అతని బంధువులు, తండావాసులు గురువారం ఉదయం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని శ్రీనివాస్ కుటుంబానికి న్యాయంచేయాలని స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తంచేశారు. పోలీసులు ఎంతనచ్చచెప్పినా వినకపోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. చివరకు పోలీసులు వారి కుటుంబానికి న్యాయంచేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించుకున్నారు. అనంతరం శ్రీనివాస్ మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం వారి కుటుంబసభ్యులకు అందచేశారు. కాగా, మృతుడు శ్రీనివాస్‌కు భార్య అనిత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రోడ్డుప్రమాదంలో శ్రీనివాస్ మృతిచెందడంతో అశ్వరావుపల్లి శివారు ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బీజేపీ మండల శక్తి కేంద్ర ఇన్‌చార్జిల సమావేశం

దేవరుప్పుల, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

మండలంలోని నీర్మాల గ్రామంలో బీజేపీ దేవరుప్పుల మండల ఉపాధ్యక్షులు కారుపోతుల అశోక్ అధ్యక్షతన జరిగిన కేంద్ర ఇన్‌చార్జిల సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని, బూత్‌స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయడమే ప్రతీ కార్యకర్త కృషిచేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, పెద్దగోనిరాజు, తిరుపతినాయక్, ఉప్పల్‌రెడ్డి, సత్తిరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను విస్మరించడం భాదాకరం : సిఐటియు

నెల్లికుదురు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జేట్‌లో సంక్షేమ పథకాలను ఎత్తివేయడం, ఉపాధిహామీ నిధులు తగ్గించడవ బాదాకరమని సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు కేంద్రప్రభుత్వ బడ్జేట్‌పై విమర్శించారు. మండలంలోని మునిగలవీడు గ్రామంలో గురువారం ఈ మేరకు సంబందిత బడ్జేట్ ప్రతులను కేవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కేంద్రప్రభుత్వం దళితుల కోసం కేవలం 16శాతం మాత్రమే నిధులు కేటాయించి, దళితులను బిజేపి ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. సంక్షేమాలను విస్మరిస్తున్న ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో పవన్, వీరస్వామి, యాదయ్య, సురేష్, వెంకన్న, చంద్రయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాద్రిపేట గ్రామానికి నిధులు మంజూరు చేసిన జడ్పీచైర్మన్

చిలుపూర్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలంలోని వెంకటాద్రిపేట గ్రామంలో జడ్పీ నిధుల ద్వారా రూ.6లక్షల వ్యయంతో మంజూరైన సీసీరోడ్డు నిర్మాణానికి ప్రొసిడింగ్ కాపీని గ్రామస్తులకు జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అందచేశారు. అలాగే ముస్లిం బంధుమిత్రులకు, వారి మసీదు వద్ద విద్యుత్ సౌకర్యాన్ని కూడా అందచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘుపతి, ఎంపీటీసీ ఎన్నుకుసా కుమార్, పార్టీనాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కుటుంబ పాలన రాజ్యమేలుతుంది

దంతాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



ప్రజలు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలన రాజ్యమేలుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఎనిమిదిన్నర సంవత్సరాల కాలంగా ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా కుటుంబంలోని అందరికీ పదవులు కట్టబెట్టారని, వచ్చే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీని అంతం చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని కోరారు. మానుకోట జిల్లా పోరాటాలకు పురిటిగడ్డ అని అలాంటి ప్రాంతం నుండే కేసీఆర్ కుటుంబానికి బుద్ధి చెప్పాలన్నారు. ప్రపంచంలోనే ఇతర దేశాల కన్న మనదేశం ఆదర్శంగా నిలుస్తుందని అందుకు ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి కట్ట సుధాకర్ రెడ్డి, రాచకొండ కొమురయ్య, వల్లపు వెంకటేశ్వర్లు, చీకటి మహేష్, గుగులోతు లక్ష్మణ్ నాయక్, యాప సీతయ్య, పెదగాని సోమయ్య, పూర్ణచందర్, సందల శ్రీనివాస్, దాసరి మురళి, సాయికుమార్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# హాత్‌సేహాత్‌జోడో యాత్రను విజయవంతం చేయాలి

**గంగారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

ఎఐసిసి అధినేత రాహుల్‌గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్‌జోడో యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్న క్రమంలో తిరిగి తెలంగాణా రాష్ట్రంలో ఈనెల 6నుండి టిపిసిసి అధినేత రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న హాత్‌సేహాత్‌జోడో యాత్రను ప్రజలు, పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క కోరారు. మండలంలోని పూనుగొండ్ల పగిడిద్దరాజుల దేవాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన కొత్తగూడ, గంగారం ఉమ్మడి మండలాల పార్టీ శ్రేణుల సమావేశంలో సీతక్క పాల్గొని మాట్లాడారు. మేడారం శ్రీసమ్మక్కసారాలమ్మ తల్లుల ఆశీస్సులు తీసుకొని రేవంత్‌రెడ్డి తన యాత్రను మేడారం నుండి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జోడో యాత్ర నిర్వహణ కమిటిలను ఎన్నుకున్నారు. అనంతరం భారత్‌జోడో యాత్రలో రాహుల్‌గాంధీతో కలిసి పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే సీతక్కను రెండు మండలాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగారం ఇంచార్జి చల్లా నారాయణరెడ్డి, కొత్తగూడ ఇంచార్జి కందిమల్ల మధుసూధన్‌రెడ్డి, వజ్జ సారయ్య, లావుడ్య వెంకన్న, జాడి వెంకటేశ్వర్లు, రూప్‌సింగ్, ఎంపిపి సువర్ణపాక సరోజన, పులుసం పుష్పలత, జెడ్పీటీసి ఈసం రమ, శ్రీనివాస్, పురుషోత్తం, ఇర్ప రాజేశ్వర్, సరోజన, సయ్యద్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

**విఆర్ఎల వినతిపత్రం....**

విఆర్ఎల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పాలని కోరుతూ మండలంలోని విఆర్ఎలు



ములుగు ఎమ్మెల్యే సీతక్కకు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గురవారం పోనుగొండ్లలో సీతక్కను కలిసి వినతిపత్రం అందజేసారు. రాష్ట్రంలోని 23వేల మంది విఆర్ఎలకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చే విధంగా అసెంబ్లీలో తమ పక్షాన మాట్లాడాలని వారు విజ్ఞప్తి చేసారు. దీనిపై సీతక్క సానుకూలంగా స్పందించి వారికి ధైర్యం చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో విఆర్ఎలు జనగం పాపారావు, శ్రీను, సమ్మయ్య, ముత్తయ్య ఉన్నారు.

# సబ్ స్టేషన్‌ల వద్ద ధర్నాలను జయప్రదం చేయాలి

**నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**



ఫిబ్రవరి 3న విద్యుత్ చార్జీల ఎసిడి భారాలను సబ్‌స్టేషన్‌లను ఉపసంహరించుకోవాలని సబ్‌స్టేషన్‌ల వద్ద ధర్నాలను జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రాష్ట్రంలో ప్రజలపై వేసిన విద్యుత్ ఏసిడి భారాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ స్టేషన్స్ ముందు జరుటు ధర్నాలను జయప్రదం చేయాలన్నారు. ప్రజలపై విద్యుత్ ఎసిడి చార్జీలు ఏప్రిల్ నుంచి యూనిట్‌కు 30 పైసల నుంచి ఆపై ప్రతి నెలా పెంచుటకు విద్యుత్ డిస్కమ్‌లకు విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వటంను ఎంసి పిఐ(యు) బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బీఎల్ఎఫ్) వ్యతిరేకిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు అంటూ ఊదరగొట్టి దేశంలో అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ అందించేందుకు బిఆర్ఎస్ కృషి చేస్తుందని చెబుతూ ఆచరణలో వివిధ రకాల పేరుతో ఛార్జీల భారాన్ని మోపడం సిగ్గుచేటు అన్నారు. విద్యుత్ అదనపు భారాన్నీ మొండి బకాయిలను ప్రభుత్వమే భరించాలని తప్ప ప్రజలపై వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలపై వేసిన భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 3న ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్ ముందు జరిగే ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఈనెల 6న గెస్ట్‌ఫ్యాకల్టీ కొరకు ఇంటర్వ్యూలు

**జనగామ టౌన్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**

తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో(మహిళ)ములుగు ఒగులాపూర్, జనగామలో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు డెమో, ఇంటర్వ్యూ నిర్వహించబడునని ప్రాంతీయ సమన్వయాధికారి డీఎస్.వెంకన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఖాళీ వివరాలు వివరించారు. కంప్యూటర్ సైన్స్‌లో 2, ఫిజిక్స్2, బోటని 1, తెలుగు2, కంప్యూటర్ ప్రోగ్రామర్ 1, కెమెస్ట్రి 1 పోస్టు ఉన్నట్లు తెలిపారు. సంబంధిత సబ్జెక్టు పీజీలలో 55శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించి ఉండాలని, ఎన్ఇటి/ఎస్ఇటి/పీహెచ్‌డీ/ఎంఫిల్ ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈనెల 6వ తేదీ ఉదయం 10గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో, ఒక సెట్ జిరాక్స్ కాపీలతో డెమో, ఇంటర్వ్యూకు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల ఒగులాపూర్‌లో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8978905817 సెల్‌నంబర్‌ను సంప్రదించగలరని తెలిపారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిపి

**నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**



మండలంలోని ఆకులతండా జిల్లా పరిషత్ ప్రైమరీ పాఠశాలను ఎంపిపి మోతె కళావతి పద్మారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. క్రమం తప్పకుండా విద్యార్థులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంజుల, సహ ఉపాధ్యాయురాలు ఉన్నారు.

## టీఆర్‌వీఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి

**లింగాలఘణపురం, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**

లింగాలఘణపురం మండలం నెల్లుట్ల బైపాస్‌వద్ద తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి(టీఆర్‌వీఎస్) నూతన క్యాలెండర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌వీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వడగం అంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దీకొండ నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టికిషన్, జిల్లా మహిళ అధ్యక్షురాలు గణిపాక రజిత, ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి స్వరూప, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీవిద్యార్థుల ఉపకార వేతనాలకోసంగడువుతేదీ పొడగింపు

**జనగామ టౌన్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**

2022-23సంవత్సరానికి గాను జనగామ జిల్లాలోని ఎస్సీ విద్యార్థిని విద్యార్థులు పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాలకొరకు దరఖాస్తు చేసుకునేందుకు గాను గడువు చివరి తేదీని 31 మార్చి,2023వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కొర్నెలియస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## స్పెల్ విజార్డ్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని

**జఫర్‌గడ్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**



మోడల్‌స్కూల్‌కు చెందిన రాపాక శ్రీనిత దేశిని షణ్ముఖ ప్రియ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన స్పెల్ విజార్డ్ స్టోరీ టెల్లింగ్ జిల్లాస్థాయి పోటీలలో అత్యంత అద్భుతమైన ప్రతిభకనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్పెల్ విజార్డ్‌లో 9వ తరగతి చదువుతున్న రాపాక శ్రీనిత ద్వితీయస్థానం పొంది ఈనెల 13న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. దేశిని షణ్ముఖ ప్రియ 9వ తరగతి స్టోరీ టెల్లింగ్‌లో తృతీయస్థానం పొందిందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గైడ్ టీచర్స్ కందగట్ల గణేష్, పావని, ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలియచేశారు.

## కొడ్వటూరు పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

**బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**

మండలంలోని కొడ్వటూరు గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్‌ను ధాతలు బహుకరించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.అరుణ తెలిపారు. గురువారం మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ బంధువులు సోదరుడు నేతి కొప్పుల అనిల్‌కుమార్, కుమార్తె డి.శిరీష, స్నేహితురాలు టి.స్వాతి కలిసి పాఠశాలకు రూ.19వేల విలువగల ప్రింటర్‌ను బహుకరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ పాకాల చిరంజీవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## రంగాపురంలో ఇల్లు దగ్ధం

**కేసముద్రం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**



మండలంలోని రంగాపురం గ్రామంలో వేముల పాపయ్య అనే రైతు ఇల్లు ప్రమాద వశాత్తు గురువారం అగ్నిప్రమాదానికి గురైంది. ఈ అగ్ని ప్రమాదంలో ఇంట్లో ఉన్న దాదాపు 15 కి ంటాళ్ల పత్తి దగ్ధమైందని రైతు తెలిపాడు. అదేవిధంగా ఇంటో ఉన్న సమాన్లు, ఫర్నీచర్ పూర్తిగా దగ్ధమైపోయాయని ఆయన తెలిపారు. చట్టు పక్కలవారు మంటలను ఆర్పే ప్రయత్నం చేసారు.


## లింగమంతుల గుడిని సందర్శించిన ఎమ్మెల్యే



**కేసముద్రం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఉన్న లింగమంతుల స్వామి గుడిని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో రెండేళ్లకొకసారి జరిగే లింగమంతుల జాతరను ప్రశాంతంగా విజయవంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫామ్స్ పంపిణి



**కేసముద్రం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలోని నిరుపేద విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ అందజేసారు. ఈమేరకు గురు వారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి చేతుల మీదుగా వలస కార్మికుల పిల్లలకు వాటిని పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థులు కూడా పాఠశాలలకు తప్పించకుండా రెగ్యులర్‌గా వెళ్లి కష్టపడి చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు విజయ, వెంకటేష్, పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ఫీజులు కట్టండి

**గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

జాతీయ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ విద్యకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తమ పేర్లు నమోదు చేసుకుని విద్యనభ్యసిస్తున్న ఎస్ఎస్‌సి, ఇంటర్ అభ్యాసకులు ఈ సంవత్సర వార్షిక పరీక్షల ఫీజులను ఈనెల 10వ తేదీలోగా చెల్లించాలని ఓపెన్‌స్కూల్ కోఆర్డినేటర్, హెచ్ఎం పొడెం కాంతారావు కోరారు. ఆ తేదీలోగా చెల్లిస్తే ఎలాంటి అపరాధ రుసుము ఉండదని, గడువులోగా ఫీజులు చెల్లించని వారు ఎప్రిల్/మే మాసాల్లో జరగబోయే వార్షిక పరీక్షలు రాసే అవకాశం కోల్పోతారని తెలిపారు.

# పీఎంఈజీపీ పథకంతో ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమగా విలసిల్లాలి



ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇల్లు కుటీర పరిశ్రమగా విలసిల్లాలనేదే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా పరిశ్రమల శాక ఆధ్వర్యంలో యువతీ యువకులకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపి) పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ యువతి యువకులు ఉన్నత చదువులు చదివి పారిశ్రామిక రంగంలో రాణించాలని ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం చేయూత అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఏర్పడిన తరువాత గత మూడు సంవత్సరాలుగా అనేక రకాలుగా అభివృద్ధి జరుగుతుందని, దానికి సంబంధించిన పలు చిన్న తరహా సేవా, పారిశ్రామిక కార్యకలాపాలు ఏర్పడుటకు అనువుగా ఉందన్నారు. వీటిని పీఎంఈజీపి ద్వారా విస్త్రతంగా ఏర ్పరుచుకొని ప్రభుత్వం ద్వారా అందె రాయితీలు ఉపయోగించుకొని యువతీ యువకులు ఉపాధి పొందాలని కలెక్టర్ తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా యంత్రాంగం వివిధ బ్యాంకు ల ద్వారా రుణాలు అందించడానికి పలు కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. ఐటిడిఏ పీఓ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పీఎంఈజిపి ద్వారా అనేక పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా పరిశ్రమల కేంద్రం, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ రంగం, టూరిజం, డిజిటల్ ఇండియా మోడల్ సిఎస్‌సి కేంద్రాలు, ఇతర సేవా రంగంలో యూనిట్లు ఏర్పాటుకు అనేక అవకాశాలు ఉన్నందున పీఎంఈజీపి ద్వారా స్వయం ఉపాధి యూనిట్‌లు ఏర్పరుచుకోగలరని సూచించారు. ఉన్నత విద్యనభ్యసించిన పారిశ్రామిక రంగంలో రాణించాలనే యువతకు చేయూతనిస్తుందని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించే ఉద్దేశ్యంతో కేంద్రం ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకాన్ని జిల్లా పరిశ్రమల శాఖ, ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు సంయుక్తంగా అమలుకు పనిచేస్తున్నాయని అన్నారు. సూ క్ష్మ, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు అవకాశం కల్పిస్తూ పారిశ్రామిక, సేవా రంగాల్లో బ్యాంకుల ద్వారా రుణాలకు మంజూరు చేసి యువతకు తోడ్పాటు అందిస్తోందని వివరించారు. ఈ పథకానికి 18 సంవత ్సరాలు నిండిన వారు అర్హులని, తయారీ రంగ, పరిశ్రమలకు రూ. 50 లక్షల లోపు, సేవా రూ. 20 లక్షల లోపు పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చునని, ఎస్సీ ఎస్టీ ఓబిసి, దివ్యాంగులు మహిళలకు 5 శాతం, జనరల్ అభ్యర్థులు 10 శాతం, తొలుత పెటు ్టబడి వ్యయంగా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ పథకం ద్వారా వ ్యవసాయం, సేవలు, మినరల్ వాటర్, నిర్మాణ రంగ, ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమలకు ఆదరణ బాగుందని, జిల్లాలో అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. పరిశ్రమలు రుణాన్ని 3 నుంచి 7 ఏళ్ల లోపు లబ్దిదారుడు చెలి ్లంచుకునేందుకు అవకాశం ఉంటుంది. వివిధ రకాల శాఖల సహకారంతో అవగాహన చేపడుతున్నామని, లబ్దిదారులు మూడేళ్ల పాటు యూనిట్ నడపలేకపోతే రాయితీ రద్దు చేసే అవకాశం ఉందని, బ్యాంకులు సైతం రుణాలు మంజూరు చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని వివరించారు. రానున్న రోజుల్లో పీఎంఈజీపి కి మరింత ఆదరణ పెరిగేందుకు వీలుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో 100 మంది నిరుద్యోగ యువతకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మోడల్ సిఎస్‌సీ డిజిటల్ సేవా కేంద్రాలకు అనుమతులు మంజూరీ చేయనున్నామని కలెక్టర్, పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పీఎంఈజీపి జిల్లా నోడల్ అధికారులు అశోక్ కుమార్, రాజేశ్ కుమార్, ఏపీడీ శ్రీనివాస్, బిసి కార్పోరేషన్ డిఓ శ్రీ లక్ష్మణ్, డీపీఎం సతీష్, ఏపీఎం రవి, మోడల్ సిఎస్‌సి ప్రాజెక్టు ఇంచార్జ జేతోజు, హరికృష్ణ కుమార్, ప్రజాప్రతినిధులు, ఔతా ్సహికులు అధికారలు పాల్గొన్నారు.

# తపాలా పొదుపు పథకాల పరిమితి పెంపు

## బడ్జెట్‌లో కొత్త తపాల కార్యాలయాల ఏర్పాటు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త**

కేంద్ర బడ్జెట్ 2023లో తపాల శాఖ వినియోగదారులకు ప్రయోజనం చేకూరేలా పలు మార్పులతో పాటు కొత్త పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ పేర్కొన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటివల కేంద్ర ప్రభుత్వం ఇటివల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా తపాల శాఖ విస్తరణకు తగు కేటాయింపులు చేయటం రిగిందని అన్నారు. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం గరిష్ట డిపాజిట్ పరిమితిని ప్రస్తుతం ఉన్న 15 లక్షల నుండి 30 లక్షల వరకు పెంచటం జరిగిందని, ఈ స్కీంలో వడ్డీ రేటు 8 శాతం, నెలవారి ఆదాయ పథకం గరిష్ట డిపాజిట్ పరిమితిని ప్రస్తుతం ఉన్న 4.5 లక్షల నుండి వ్యక్తిగత ఖాతాలకు 9 లక్షలకు ఉమ్మడి ఖాతాలకు 9 లక్షల నుండి 15 లక్షలకు పెంచటం జరిగిందన్నారు. ఈ స్కీంలో వడ్డీ రేటు 6.7 మహిళలు మరియు బాలికల కోసం కొత్త పొదుపు పథకం బాలికలు, బాలికల కోసం మహిళా సమ్మాన్ బచత్ పత్ర పొదుపు పథకంను ప్రవేశపెట్టడం జరిగిందని వెల్లడించారు. ఇది మార్చ్ 2025 వరకు అందుబాటులో ఉంటుందని, ఇందులో గరిష్టంగా 2 రెండు సంవత్సరాల కాలపరిమితితో గరిష్టంగా 2 లక్షల వరకు పొదుపు చేసుకోవచ్చు. పాక్షికంగా ఉపసంహరణ అవకాశం ఉండగా ఇందుకు వడ్డీ రేటు 7.5గా ఉంటుందని తెలిపారు. ప్రధానమంత్రి స్వనిధి ఆయుష్మాన్ భారత్, పీఎం ఎస్‌వైఎం, పిఎంఎల్‌విఎం మొదలైన వాటికి సమర్ధవంతమైన డెలివరీని ప్రోత్సహించడానికి కామన్ సర్వీస్ సెంటర్‌ల ఏర్పాటు చేయటంతో పాటు ప్రతి మారుమూల గ్రామాల ప్రజలందరికి బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక సేవలను అందించటం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు తపాల సేవలు మరింత విస్తృతం చేయటానికి నూతనంగా తపాల కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రవేశపెట్టిందని తెలిపారు. తపాల శాఖలో మెరుగైన, త్వరితగతిన సేవలు అందించటానికి కొత్తగా పార్సిల్ బుకింగ్ సెంటర్‌లు, స్పీడ్ పోస్ట్ హబ్‌లు, రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ నెట్‌వర్క్, ఇంటర్నేషనల్ బిజినెస్ సెంటర్‌లు, పోస్టల్ ఈ కామర్స్ బుకింగ్ పెంచటానికి డాక్ నిర్యాత్ కేంద్ర సెంటర్‌లను ఏర్పాటు చేయనున్నట్లు భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ తెలిపారు.

# అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య గురువారం జిల్లాలోని 12మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, ఎంపీవోలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు పల్లెప్రకృతి వనాలు, వైకుంతధామాలు, సెగ్రిగేషన్ షెడ్, నర్సరీలు, తెలంగాణ క్రీడాప్రాంగణాలు, మల్టీలేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, లేబర్ టర్నోవర్, తదితర పనులపై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని, ఉదయమే సంబంధిత సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని అన్నారు. గ్రామస్థాయిలో నిర్వహించబడి ప్రతీ కార్యక్రమం వినియోగంలోకి తేవాలని అందుకు ప్రతీ ఒక్కరూ పనిచేయాలని అన్నారు. మండలపరిధిలోని గ్రామపంచాయతీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల ఫోటో ఆల్బమ్‌ను మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కార్యక్రమాన్ని చేపట్టాలని మండల పంచాయతీ అధికారులను ఆదేశించారు. మండలాల వారిగా ఎంపీడీవోలు గ్రామపంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఏపీవోలు ఎప్పటికప్పుడు వాట్సప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని అప్‌లోడ్ చేయాలని అన్నారు. గ్రామాల్లో తనిఖీకి వచ్చినప్పుడు అన్ని రికార్డులు సక్రమంగా



నిర్వహించాలని లేనిపక్షంలో కఠినచర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురించి రామచంద్రాపురం గ్రామ కార్యదర్శి వెంకిర్యాల గ్రామ కార్యదర్శి గూడూరు గ్రామ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో నిర్వహించే ప్రతి పనిలో పారదర్శకంగా అధికారులు ఉండాలని ప్రతి పనిపై అవగాహన ఉండాలని అన్నారు. స్వచ్ఛభారత్ ద్వారా నిర్వహించే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తదితర పనులను క్షేత్రస్థాయిలో అమలుపరుచాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో వసంత, ఏపీడీ నూరుద్దీన్, మిషన్ కోఆర్డినేటర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ



**ములుగు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో క్వాలిటి కం ట్రోల్ రూమ్ పరిశీలినలో తేలిన కొన్ని సాంకేతిక లోపాలను ఆయన స్వయంగా తెలుసుకోవడం జరిగింది. డిఎంఅండ్‌హెచ్‌ఓతో పాటు డా. ప్రవీణ్ రెడ్డి డాటా ఎంటర్ చేసే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. 11 రోజుల నుండి కంటి వెలుగు శిబిరం నిర్వహిస్తున్న వివరాలు రికార్డులు పరిశీలించారు. పేషంట్ వివరాలు, తప్పులు లేకుండా వాల్యూస్, రీడింగ్స్ కరెక్టగా క్యాంపులో పేషంట్ల యొక్క ఫొటోలు సరైన విధంగా ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 11 రోజుల నుండి నిర్వహించిన క్యాంపులో 31,463 మందికి పరీక్షలు చేయగా 4429 మందికి రీడింగ్ గ్లాసులు కళ్లజోళ్లు కా ్యంపులో ఇవ్వడం జరిగింది. 3312 గ్లాసెస్ కొరకు ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆన్‌లైన్‌లో డీఈఓలు ఆర ్డర్ పెట్టడం జరిగిందని తెలిపారు. అ కార్యక్రమంలో ఆఫ్తాలి మ్క్ ఆఫీసర్ రాజన్న, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.త

# శీతల పానీయమనుకొని పురుగుల మందు త్రాగిన విద్యార్థులు



ములుగు ఏరియా ఆసుపత్రి లో చికిత్స

**వెంకటాపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**



శీతల పానీయమనుకొని పురుగుల మందు త్రాగి విదా ్యర్థులు అస్వస్థతకు గురైన సంఘటన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెరగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్నం జరిగింది. ఈ సంఘటనలో ముగ్గురు విద్యార్థులు అస్వస్థ తకు గురై ములుగు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలలోకి వెళితే.., వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామం వడ్డెరగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం ఒక విద్యార్థినీ తన వెంట తెచ్చుకున్న బాటిల్‌లోని ద్రవ పదార్ధాన్ని శీతల పానీయమనుకొని ఆమెతో పాటు ముగ్గురు విద్యార్థినులు త్రాగారు. విద్యార్థులకు భోజనం పెట్టించిన ప్రధానోపాధ్యాయులు తన కార్యాలయంలో భోజనం చేస్తుండగా నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థినీలు అఖిల, అక్షరలు, ఐదవ తరగతి చదువుతున్న ఐశ్వర్యలు ఏడుస్తుండగా ప్రధానోపాధా ్యయులు వారిని ఏం జరిగిందని అడగ్గా శీతల పానీయమనుకొని బాటిల్‌లోని ద్రవ పదార్థాన్ని ముగ్గురం త్రాగామని ఏడుస్తూ తెలిపారు. వెంటనే అప్రమత్తమైన ప్రధానోపాధ్యాయులు వారిని తన ద్విచక్ర వాహనంపై ములుగు ఏరియా ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు ముగ్గురు విద్యార్థినీలకు చికిత్స జరిపిస్తున్నారు. జరిగిన విషయాన్ని హెచ్.ఎం విద్యార్థినీల తల్లిదం డ్రులకు, ఎంఈఓకు తెలియపరిచారు. విషయం తెలుసుకున్న వెంకటాపూర్ ఎంఈఓ సామల శ్రీనివాస్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను చూసి, డిఎంఅండ్‌హెచ్‌ఓతో మాట్లాడినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం లేనట్లుగా వైద్యులు పేర్నొన ్నట్లు ఎంఈఓ తెలిపారు.